మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 42 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | మంగళవారం 11 ఫిబ్రవరి 2025 | వెల : 2-00



### నేర ప్రజాప్రతినిధులపై
## శాశ్వత నిషేధం!

- రాజకీయాలు నేరమయం కావడం తీవ్ర అంశమని ధర్మాసనం వ్యాఖ్య
- క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు పార్లమెంటుకు ఎలా వస్తారని విస్మయం
- 42 శాతం మంది సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులుండడం సిగ్గుచేటు
- శిక్ష పడ్డ ప్రజాప్రతినిధులపై కేవలంఆరేళ్ల పాటే అనర్హత వేటు వేస్తారా?
- వారిపై శాశ్వత వేటు వేయాలి.. చట్టాలు చేసేవారు పవిత్రంగా ఉండాలి
- దోషిగా తేలిన వ్యక్తి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం సరైనదేనా?
- ప్రజాప్రాతినిధ్య చట్టంలో సెక్షన్ 8కి రాజ్యాంగబద్ధత ఉందా: అమికస్ క్యూరీ

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

నేరాలకు పాల్పడి శిక్ష పడ్డ రాజకీయ నేతలు చట్టసభల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించడంపై మూడు వారాల్లోగా అభిప్రాయాన్ని తెలపాలంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. రాజకీయాలు నేరమయం కావడం తీవ్రమైన అంశమని ఆందోళన వెలిబుచ్చింది. చట్టసభల ప్రతినిధులపై కేసుల విచారణ వేగవంతం చేయాలని, శిక్ష పడ్డవారిపై శాశ్వత వేటు వేయాలని కోరుతూ.. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్ల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్వినీ కుమార్ - మిగతా3లో

### బ్యాంకులు, ప్రభుత్వం కలిసి
# పనిచేయాలి

- స్వర్ణాంధ్ర విజన్-2047లక్ష్యం
- వైసీపీ ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి
- రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదు
- స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలి
- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- హాజరైన బ్యాంకర్లు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు
- అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ ప్రముఖ పాత్ర పోషించనుంది



స్వర్ణసాగరం అమరావతి

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అక్రమాలపై విచారణ చేస్తున్న దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇచ్చి సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు సూచించారు. సచివాలయంలో సోమవారం నిర్వహించిన ఎస్ఎల్‌బీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలి. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమం. అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలి. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని పోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన - మిగతా3లో

### 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు
# శిక్షణ తరగతులు

జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే బాగుంటుంది
వైసీపీ నేతలు మాటలు వింతగా ఉన్నాయి

- ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ఢిల్లీలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ ప్రెస్ మీట్
- 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే జగన్ పై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న అయ్యన్న
- లాంటి అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీ రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు




స్వర్ణసాగరం న్యూఢిల్లీ

ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు ముందు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించన్నారు. ఈ కార్యక్రమానికి రావాలంటూ ఇవాళ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను ఆహ్వానించారు. అనంతరం ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నమని.. వాటికి హాజరు కావాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో కలిసి స్పీకర్ - మిగతా3లో



### ఈ దాడిని
## తీవ్రంగా ఖండిస్తున్నా

- అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యా
- చిలుకూరు అర్చకుడిపై దాడి.. పవన్ కల్యాణ్ సీరియస్
- రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలి

స్వర్ణసాగరం అమరావతి

చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. - మిగతా3లో

## అమెరికా బాటలోనే బ్రిటన్



- అక్రమ వలసదారులకు యూకే కొరడా..
- పార్లమెంటులో కొత్త బిల్లు!
- బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది
- వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడి
- వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలు



### ప్రపంచంలో అతిపెద్ద
## ట్రాఫిక్ జామ్

- 300 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
- ప్రయాగ్ రాజ్ వెళ్లే హైవేపై మొత్తం నిలిచిపోయిన వాహనాలే!
- ముందుకు వెళ్లలేక, వెనక్కి రాలేక రోడ్డుపైనే నిలిచిన జనం
- సంగం రైల్వే స్టేషన్ మూసివేసిన అధికారులు

## మణిపూర్‌లో కొత్త పొత్తు!

- ఇలా రాజీనామా చేశారో లేదో.. మళ్లీ జత కట్టేశారు..!
- ఎన్పీపీ బీజేపీతో జత కట్టడానికి సై అంటోంది.
- మూడు నెలలుగా అక్కడ అధికార బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఎన్పీపీ..
- బీరెన్ సింగ్ రాజీనామాతో మళ్లీ తమ పొత్తును కొనసాగిస్తామంటోంది.
- మణిపూర్‌లో చెలరేగిన హింస అరికట్టడంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారనే ఆరోపణలు



మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/15906
జాతీయ తెలుగు దినపత్రిక



# అమెరికా బాటలోనే బ్రిటన్

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా బాటలోనే పయనిస్తున్న బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులను నియమించుకునే వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసల విభాగం అధికారులు ఏకంగా 5 వేల సార్లు రెయిడ్లు నిర్వహించారని పేర్కొంది. అక్రమ వలసదారులకు పని కల్పించే నెయిల్ బార్స్, షాపులు, వేప్ షాపులు, రెస్టారెంట్లు, కార్ వాష్ షాపుల్లో మెరుపు తనిఖీలు నిర్వహించి 4 వేల అరెస్టులు చేసినట్టు పేర్కొంది. కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి కంటే అధికంగా అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. ఈ కాలంలో మొత్తం 16 వేల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించినట్టు కూడా వెల్లడించింది. అక్రమ వలసదారులను సొంత దేశాలకు తరలిస్తున్న వీడియో ఒకటి విడుదల చేద్దామని యూకే ప్రభుత్వం భావిస్తుండగా అప్పుడే విమర్శలు మొదలయ్యాయి మరోవైపు, అక్రమవలసలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరిని యూ ె హెూమ్ ఆఫీస్ మినిస్టర్ ఆంజెలా ఈగల్ సమర్థించుకున్నారు. "నిబంధనలను గౌరవించి అమలు చేసే వ్యవస్థ బ్రిటన్‌లో ఉంది. నిబంధనల అమలు అందరికీ స్పష్టంగా కనిపించడం కూడా ముఖ్యమే. యూకేపై ఆశలతో అక్రమంగా ఇక్కడకు వచ్చే వారి భవితవ్యం ఏమిటో తెలిసేలా సందేశం పంపించాలి" అని ఆమె పేర్కొన్నారు. బ్రిటన్‌లో సులువుగా బతుకుతెరువు లభిస్తుందన్న భావన అక్రమ వలసదారులను యూకేవైపు ఆకర్షిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో, అక్రమ



వలసదారులకు ఉపాధి కల్పించే సంస్థలు, వ్యాపారాలను టార్గెట్ చేస్తోంది. గతేడాది ఇంగ్లిష్ ఛానల్ దాటి 38 వేల పైచిలుకు మంది బ్రిటన్‌లో ప్రవేశించారు. ఈ ప్రమాదకర ప్రయాణంలో మరో 70 మంది అసువులు బాసారు. అక్రమ వలసల వెనకున్న క్రిమినల్ గ్యాంగులు ప్రపంచ భద్రతకు ప్రమాదమని బ్రిటన్ ప్రధాని పేర్కొన్నారు. ఈ గ్యాంగులు ఉగ్రవాదులతో సమానమని వ్యాఖ్యానించారు. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసే బిల్లు సోమవారం పార్లమెంటు ముందుకు రానుంది. వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలను చేర్చారు. లేబర్ పార్టీకి సభలో ఉన్న మెజారిటీ రీత్యా ఈ బిల్లు సులభంగా పాసవుతుందని అక్కడి విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, మ మానవ హక్కుల సంఘాలు మాత్రం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉగ్రవాద చర్యల అడ్డుకట్టు వినియోగించే కఠిన నిబంధనలు ఇతర నేరాలపై ప్రయోగించడం విపరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నాయి.

# ప్రపంచంలో అతిపెద్ద ట్రాఫిక్ జామ్

**లక్నో:** ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న ప్రపంచంలోని అతిపెద్ద అథ్యాత్మిక కార్యక్రమాల్లో ఒకటైన మహా కుంభమేళాకు వెళుతున్నారా? అయితే జాగ్రత్త. కుంభమేళా ముగింపు తేదీ గడువు సమీపిస్తున్న తరుణంలో ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ఫలితంగా కుంభమేళా జరిగే ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గంలో ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

శనివారం నుంచి లక్షల వాహనాలు ప్రయాగరాజ్ వైపు మళ్లాయి. దీంతో భక్తులు త్రివేణి సంగమ్ (గంగ, యమునా, సరస్వతి నదుల సంగమం) వద్ద పవిత్ర స్నానమాచరించేందుకు సమయానికి చేరుకోలేకపోతున్నారు. రోజుల సమయం పట్టనున్నడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో ప్రయాగరాజ్ సంగమ్ రైల్వే స్టేషన్‌ను అధికారులు శుక్రవారం వరకు మూసివేశారు.

హైవేపై భారీ ట్రాఫిక్ జామ్ కారణంగా ముందుకు వెళ్లలేక, వెనక్కి తిరిగి రాలేక జనం అవస్థలు పడుతున్నారు. ఆకలిదప్పులతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ట్రాఫిక్ కదలడంలేదని, ప్రయాగ్ రాజ్ ఇంకా 300 కిలోమీటర్ల దూరం ఉందని ఓ వాహనదారుడు చెప్పారు. మరోవైపు, భక్తుల రద్దీ కారణంగా సంగం రైల్వే స్టేషన్ ను అధికారులు వచ్చే శుక్రవారం వరకు మూసివేశారు.

యూపీ సర్కారు వైఫల్యం వల్లే కుంభమేళాకు వెళుతున్న భక్తులు అవస్థలు ఎదుర్కొంటున్నారని సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. హైవేపై ట్రాఫిక్ జామ్ వీడియోను షేర్ చేస్తూ... దీనికి సీఎం యోగి అసమర్థతే కారణమని మండిపడ్డారు. ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వం విఫలమైందనే దానికి ఈ ట్రాఫిక్ జామే కారణమని అఖిలేశ్




చెప్పుకొచ్చారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటంలేదని, ఆహారం, విశ్రాంతి లేక భక్తులు నీరసించిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ తరుణంలో ఉత్తర ప్రదేశ్ సీఎం యోగీ ఆధిత్యనాథ్ సర్కార్‌పై సమాజవాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆకలి,దాహంతో ఇబ్బంది పడుతున్న భక్తులను మనవత్వంతో చూడాలి. సామాన్య భక్తులు మనుషులే కదా? వారికి కనీస సదుపాయాలు కల్పించారా? అని ప్రశ్నలు సంధించారు. అంతకుముందు కుంభమేళా ఏర్పాట్లపై అఖిలేష్ యాదవ్ ట్వీట్ చేశారు. ప్రయాగరాజ్‌లో ట్రాఫిక్ పరిస్థితి గురించి హైలైట్ చేస్తూ.. భక్తుల కోసం అత్యవసర ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రయాగరాజ్ ప్రవేశం సమీపంలో నవాబగంజ్‌లో 30 కిలోమీటర్లు, గౌహానియాలో 16 కిలోమీటర్లు,వారణాసి మార్గంలో 12 నుండి 15 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఉంది. ట్రాఫిక్ జామ్ వల్ల జనజీవనం స్తంభించింది. అందుకే ఉత్తర ప్రదేశ్‌లో వాహనాలకు టోల్ ఛార్జీల నుంచి విముక్తి కల్పించాలి. తద్వారా ప్రయాణ సమస్యలు, ట్రాఫిక్ జామ్‌ను తగ్గించవచ్చు. సినిమాల్లా వినోదానికి కూడా ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌ను వసూలు చేయనప్పుడు, వాహనాలకు టోల్ ఫ్రీ ఎందుకు చేయలేరు? అని పునరుద్ఘాటించారు.

# మణిపూర్‌లో కొత్త పొత్తు!

**ఇంఫాల్:** మణిపూర్ సీఎంగా బీరెన్ సింగ్ ఇలా రాజీనామా చేశారో లేదో.. ఎన్పీపీ బీజేపీతో జత కట్టడానికి సై అంటోంది. మూడు నెలలుగా అక్కడ అధికార బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఎన్పీపీ.. బీరెన్ సింగ్ రాజీనామాతో మళ్లీ తమ పొత్తును కొనసాగిస్తామంటోంది. మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా చోటు చేసుకుంటున్న హింసాకాండలో భాగంగా బీజేపీకి దూరంగా ఉంటోంది ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన ఎన్పీపీ. మణిపూర్‌లో చెలరేగిన హింస అరికట్టడంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. దాంతోనే బీరెన్ సింగ్‌కు తమ మద్దతును ఉపసంహరించుకుంది ఎన్పీపీ. బీరెన్ నాయకత్వంలో మణిపూర్ అల్లర్లు చెలరేగినట్లు ఎన్పీపీ భావించింది. ఈ నేపథ్యంలో బీరెన్‌కు మద్దతును బహిరంగంగానే ఉపసంహరించుకుంది ఎన్పీపీ. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లను కట్టడి చేయడంలో విఫలమైనందున బీరెన్ రాజీనామా నిన్న( ఆదివారం) చేయక తప్పలేదు.

ఈరోజు(సోమవారం) బీజేపీతో జత కట్టేందుకు ఎన్పీపీ రెడీ అయ్యింది. తాము ఎన్డీఏలో భాగమేనని,కేవలం బీరెన్ సింగ్ నాయకత్వాన్నే వ్యతిరేకించామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్పీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ నూరల్ హసన్ ఓ ప్రకటన విడుదల చేశారు.మణిపూర్‌లో తిరిగి శాంతి నెలకొనడానికి 'బీరెన్ సింగ్ రాజీనామా అనేది ఆహ్వానించదగ్గ పరిణామం. మేము ఎప్పుడూ ఎన్డీఏలో భాగమే. బీజేపీతో కలిసి పనిచేస్తాం. మళ్లీమణిపూర్‌ను గాడిలో పెడతాం' అని అన్నారు. మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యే వై కేమచంద్ర సింగ్ మాట్లాడుతూ.. సీఎం



ఎవరు అనే దానిపై హైకమాండ్ ి నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. పార్టీ సభ్యులంతా తప్పకుండా బీజేపీ హైకమాండ్ నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపారు. ప్రధానంగా మణిపూర్‌లో రెండు తెగల మధ్య చోటు చేసుకున్న వైరం కాస్తా పెద్దదై అల్లర్లు చెలరేగాయన్నారు. మొయితీ తెగ, కుకీ తెగల మధ్య వైరం రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిందన్నారు.

**కుకీలు ఉగ్రవాదులంటూ..**

2022లొ మణిపూర్‌లో జరిగిన ఎన్నికల్లో సీఎంగా బీరెన్ సింగ్‌నే బీజేపీ అధిష్టానం తిరిగి నియమించిన సంగతి తెలిసిందే. అయితే 2023 మే నెలలో ఘర్షణలు రాజుకున్నప్పుడు బీరెన్ సింగ్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రెండు ప్రధాన తెగలు మొయితీ%-%కుకీలు ఘర్షణ పడుతున్నారన్న సంగతిని గుర్తించటానికే నిరాకరించారు. 'ఇదంతా కుకీ ఉగ్రవాదులకూ, భద్రతా దళాలకూ సాగు తున్న ఘర్షణ' అంటూ భాష్యం చెప్పారు. మొయితీకి చెందిన నేతగా కుకీల తీరుపై ఎలాంటి అభి ప్రాయాలైనా, అభ్యంతరాలైనా ఆయనకు ఉండొచ్చు.

కానీ సీఎం హెూదాలో అలా మాట్లాడరాదన్న సంగతిని బీరేన్ గ్రహించలేకపోయారు. ఆ వెంటనే రక్షణ దళాల చీఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ముఖ్యమంత్రి ప్రకటనను తోసిపుచ్చారు. అవి స్పష్టంగా తెగల ఘర్షణలేనని చెప్పారు. మణిపూర్ హింసకు ఇంతవరకూ 260 మంది బలి కాగా, 60,000 మంది ఇప్పటికీ రక్షణ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. రాష్ట్రం రెండు తెగలమధ్యా చీలిపోయింది. ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లే పరిస్థితి లేదు. ఇరవై నెలల నుంచి మహెూగ్రంగా మండుతున్న మణిపూర్‌లో ఇంతవరకూ జరిగిన హింసాకాండకు క్షమాపణ కోరుతున్నానని నూతన సంవత్సర ఆగమనవేళ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ప్రకటించారు. అయినా అల్లర్లు అనేవి ఓ కొలిక్కి రాకపోవడంతో పాటు ఎన్పీపీ కూడా పట్టుబట్టుకుని కూర్చోని ఉండటంతో బీరెన్ రాజీనామా చేయకతప్పలేదు.

## యమునా శాపం తగిలింది.. అతిషితో ఎల్జీ



**న్యూఢిల్లీ:** ఎన్నికల్లో గెలిచినప్పుడు ఎవరూ కారణాలు వెతుక్కోరు. ఓటమి పాలైనప్పుడు మాత్రం అనేక కారణాలు తెరపైకి వస్తాయి. పదేళ్లకు పైగా అప్రతిహతంగా హస్తినను పాలించిన ఆమ్ ఆద్మీ పార్టీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయింది. 'యమునా' నది శాపం వల్లే 'ఆప్' ఓటమి పాలైనట్టు ఢిల్లీ మాజీ సీఎం అతిషితో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అన్నట్టు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత సీఎం అతిషి తన రాజీనామాను సమర్పించేందుకు ఎల్జీని కలిశారు. ఈ సమయంలో ఎల్జీ అతిషితో మాట్లాడుతూ, యమునా నదిని శుభ్రపరచే ప్రాజెక్టును నిలిపివేయమని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాత ఇద్దరం కలిశామని, అప్పుడు యమునా శాపం గురించి ఆయనను హెచ్చరించారని, తన మాటను పెడచెవిన పెట్టారని అతిషితో సక్సేనా చెప్పినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యమునా నది శాపం గురించి కేజ్రీవాల్‌ను సక్సేనా హెచ్చరించినట్టు చెబుతున్న విషయం రెండేళ్ల క్రితం నాటిది. యమునా నది పునరుజ్జీవనానికి ఎల్జీ పర్యవేక్షణలో ఉన్నత స్థాయి కమిటీని 2023 జనవరిలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. ఇందుకు తొలుత ఆప్ ప్రభుత్వం సహకరించింది. యమునా నది ఆక్రమణల తొలగించడం,11 కిలోమీటర్ల మేర శుభ్రం చేయడ జరిగింది. అయితే ఆ తర్వాత క్రమంలో ట్రిబ్యునల్ ఆదేశాలను సుప్రీంకోర్టులో ఆప్ ప్రభుత్వం సవాలు చేసింది. దీంతో ట్రిబ్యునల్ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ప్రస్తుతం రెండేళ్లుగా ఆ స్టే కొనసాగుతోంది. ఎల్జీ పర్యవేక్షణలో పనులు జరిగితే తమ ప్రభుత్వానికి క్రెడిట్ రాదనే అభిప్రాయంతోనే ఆప్ సర్కార్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందనే అపప్రదను మూటకట్టుకుంది. సుప్రీంకోర్టు రూలింగ్ తర్వాత ఒక సందర్భంలో కేజ్రీవాల్ కలిసినప్పుడు యమునా నది శాపం పెడుతుందని ఆయనను ఎల్జీ హెచ్చిరించినట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి దశలో యమునా నదీ జలాల అంశం కూడా తెరపైకి వచ్చింది. 'యమున'లో విషం కలుస్తోందంటూ హర్యానా ప్రభుత్వాన్ని కేజ్రీవాల్ తప్పుపట్టడం, ఇది పెద్ద వివాదానికి దారితీయడం, ఆయన వ్యాఖ్యలపై హర్యానా ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం జరిగింది. యమునా జలాల శుద్ధీకరణకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయామని కేజ్రీవాల్ చివరకు ఒప్పుకుంటూనే, మరోసారి అధికారమిస్తే మాట నిలుపుకొంటామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ...అప్పటికే యమునా జలాల విషయంలో జరిగిన డ్యామేజీ 'ఆప్'ను ఎన్నికల ఫలితాల్లో గట్టిగా దెబ్బతీసిందని విశ్లేషకులు చెబుతున్నారు.

## ఇది సమాజం.. తలదించుకునే పనులు చేయకండి: సీఎం ఫడ్నవీస్ వార్నింగ్

**ముంబై :** భారత్‌లో ప్రముఖ యూట్యూబర్, బీర్ బైసెప్స్‌గా పాపులర్ అయిన కంటెంట్ క్రియేటర్ రణవీర్ అలహాబాదియాకు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరికలు జారీ చేశారు. ఏమైనా మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఇది



సమాజం.. తలదించుకునేలా వ్యవహరించకండి అని సీఎం ఫడ్నవీస్ హెచ్చరించారు. ఇంతకి ఏం జరిగిందంటే? ఇండియాస్ గాట్ టాలెంట్‌లో యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా నోరు జారారు. దీంతో అలహాబాదియాపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇండియాస్ గాట్ టాలెంట్‌లో రణ్‌వీర్ అలహాబాదియా ఓ కంటెస్టెంట్‌తో రాయలేని భాషలో ఓ జోకు వేశాడు. ఆ జోక్‌తో అలహాబాదియాతో సహా పక్కనే ఉన్న గెస్ట్‌లు, న్యాయనిర్ణేతలు సైతం పగలబడి నవ్వారు. ఆ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ కామెంట్స్ చెలరేగింది. పలువురు న్యాయవాదులు సైతం అలహాబాదియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలహాబాదియా చేసిన కామెంట్స్‌పై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు.' అలహాబాదియా చేసిన కామెంట్స్ గురించి నాకు సమాచారం అందింది. అయితే నేను ఆ వీడియోను చూడలేదు. చాలా అసభ్యకరంగా మాట్లాడారని, అలా మాట్లాడటం తప్పే అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మాట్లాడే స్వేచ్ఛ ఉంటుంది. కానీ మనం ఇతరుల స్వేచ్ఛను హరించకూడదు. ప్రతి ఒక్కరికీ పరిమితులు ఉంటాయి. ఎవరైనా వాటిని దాటితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది' అని స్పష్టం చేశారు.

**అభ్యంతరకర వ్యాఖ్యలు.. యూట్యూబర్ క్షమాపణలు**

ఓ షోలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా క్షమాపణలు తెలిపాడు. నెట్టింట పెద్దఎత్తున విమర్శలు రావడంతోపాటు ముంబయిలో పోలీసు కేసు నమోదు చేశారు. హద్దులు దాటినవారిపై చర్యలు తప్పవని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ హెచ్చరించిన క్రమంలో రణ్‌వీర్ అలహాబాదియా క్షమాపణలకు చెప్పక తప్పలేదు.

## కౌంటర్ రైలు టిక్కెట్ల కంటే ఆన్‌లైన్ టిక్కెట్స్ ఎందుకు ఎక్కువ రేటు.. మంత్రి క్లారిటీ

దేశంలో రైల్వే టికెట్ బుకింగ్ ప్రక్రియ గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. గతంలో ప్రయాణికులు టికెట్లను కౌంటర్ వద్ద పోటీపడి నిలబడి, కొనుగోలు చేసేవారు. కానీ ప్రస్తుతం మాత్రం డిజిటల్ వ్యవస్థ పెరగడంతో ఆన్‌లైన్ టిక్కెట్ బుకింగ్ ప్రక్రియ పూర్తిగా మారిపోయింది. అయితే ఈ



కొత్త ఆన్‌లైన్ సౌకర్యం ద్వారా కౌంటర్ టిక్కెట్లతో పోల్చితే కొంచెం ఖరీదైనవిగా మారాయని, అనేక మంది ప్రయాణికులు అనుకుంటున్నారు.

**ఎందుకు ఖరీదైనవి**

కౌంటర్ ద్వారా టికెట్ తీసుకున్న ప్రయాణికులు, ఆన్‌లైన్ టిక్కెట్ల ఎక్కువ ధరలను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయాన్ని ఇటీవల సంజయ్ రౌత్ (శివసేన) రాజ్యసభలో ప్రస్తావించారు. ఆయన ఆన్‌లైన్ టిక్కెట్లు, కౌంటర్ టిక్కెట్ల కంటే ఎక్కువ ధరలు ఎందుకు ఉంటున్నాయని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. ఆన్‌లైన్ టిక్కెట్లు (ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్) ద్వారా మాత్రమే బుక్ చేయవచ్చు. ఇది ఒక అధికారిక వెబ్‌సైట్, యాప్. ఇది టికెట్ బుకింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుంది. కానీ ఈ సౌకర్యాన్ని అందించడానికి చాలా ఖర్చులు చేస్తుంది. సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్, వెబ్‌సైట్ నిర్వహణ, సర్వర్ విస్తరణ, సెక్యూరిటీ మెజర్లు ఇలా ఎన్నో ఖర్చులు ఉంటాయి.

# 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు

-మొదటిపేజీ తరువాయి

అయ్యన్నపాత్రుడు విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలీపై ఈ సందర్భంగా స్పందించారు.

అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆయనకు సూచించానని చెప్పారు. కానీ ఆయన అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతోన్నారన్నారు. అంతేకాదు.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడికి ప్రసంగించడానికి ఎంత సమయం ఇస్తున్నారో.. తనకు అంత సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ అంటున్నారని ఇదేమి విచిత్రమంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యంగ్యంగా ప్రశ్నించారు.

జగన్ అసెంబ్లీ నియమ నిబంధనలు తెలుసుకోవాలని హితవు పలికారు. ఎలాంటి అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీ రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని అయ్యన్న వెల్లడించారు. నిర్దిష్ట కారణం వల్ల అసెంబ్లీకి రాలేకపోతున్నాను అంటూ స్పీకర్ కు లేఖ ఇవ్వాలని... సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారని వివరించారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగని, అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని స్పష్టం చేశారు. వైసీపీలో మిగతా ఎమ్మెల్యేలకు జగన్ మాట్లాడే అవకాశం ఇవ్వాలని, వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలని అయ్యన్న సూచించారు. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్‌ను, వైసీపీ నేతలను కోరుతున్నానని తెలిపారు.

ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని తాము నిర్ణయించామన్నారు. అయితే ఈ లోపే ఎమ్మెల్యేలకు విజయవాడలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 174 మందిలో 84 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై... అసెంబ్లీలో అడుగు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరికీ చట్ట సభల్లో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇస్తే బావుంటుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు తాము వివరించామని చెప్పారు. వీటిని రెండు రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో నిర్వహిస్తామన్నారు. వీటికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుని ఆహ్వానించామని వారు వెల్లడించారు.

గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 61 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. ఏడాదికి కనీసం..75 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తాము భావిస్తున్నామన్నారు. అప్పుడే శాసన సభ్యులు.. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే తాము తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్.. హైదరాబాద్ నగర శివారులోని గండిపేట వద్ద 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించారని ఈ సందర్భంగా స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు గుర్తు చేసుకున్నారు.

మరోవైపు.. గత అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు విచక్షణ రహితంగా మాట్లాడారు. అంతేకాదు వివిధ సభలు, సమావేశాల్లో సైతం వారు పరుష పదాలను తరచూ వినియోగించేవారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై.. శాసన సభ, శాసన మండలిలో అడుగు పెట్టేవారు.. ఎంత హుందాగా ఉండాలి, ప్రజా సమస్యలపై సభలో ఏ విధంగా స్పందించాలి తదితర అంశాలను ఈ శిక్షణ తరగతుల్లో వివరించనున్నారు. ఇక గత ఎన్నికల్లో వైసీపీలో కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే విజయం సాధించారు. అయితే తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్..స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. ఎమ్మెల్యేల సంఖ్య బలం లేకుంటే.. ఆ హోదా కేటాయించడం కుదరదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఇటువంటి పరిస్థితుల్లో వైఎస్ జగన్‌తోపాటు మిగిలిన 10 మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు.. ఈ శిక్షణ తరగతులకు హాజరవుతారా? లేదా అనేది మరికొద్ది రోజుల్లో స్పష్టమయ్యే అవకాశముంది.

# నేర ప్రజాప్రతినిధులపై శాశ్వత నిషేధం!

-మొదటిపేజీ తరువాయి

ఉపాధ్యాయ 2016లో దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం సోమవారం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. ఏదైనా క్రిమినల్ కేసులో దోషిగా తేలినవారు అసలు చట్టసభలకు ఎలా తిరిగొస్తారని విచారణ సందర్భంగా ప్రశ్నించింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి అవినీతికి పాల్పడినట్టు తేలినా, ప్రభుత్వానికి అవిధేయుడుగా ఉన్నట్టు తేలినా ఆ వ్యక్తిని సర్వీసులో కొనసాగడానికి అనర్హుడుగా భావిస్తారని.. కానీ, అదే వ్యక్తి మంత్రిగా కొనసాగొచ్చని ఆశ్చర్యం వెలిబుచ్చింది. నేరచరిత్ర ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలను శాశ్వతంగా చట్టసభల్లో ప్రవేశించకుండా వేటువేయాలనే ప్రతిపాదనపై కేంద్రం, ఎన్నికల కమిషన్ స్పందించాలని కోరింది. కేంద్రం తరఫున అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వ న్యాయవాది సొనియా మాథుర్‌ను ఆదేశించింది. ఈ విషయంలో తన అభిప్రాయాన్ని కోర్టుకు వచ్చి వెల్లడించాలని సుప్రీం అటార్నీ జనరల్ ఎస్.వెంకటరమణిని కోరుతూ.. తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది. అఫిడవిట్ దాఖలుకు తమకు మరింత సమయం కావాలని ఎన్నికల కమిషన్(ఈసీ) తరఫు న్యాయవాది సిద్ధాంత కుమార్ కోరగా.. జస్టిస్ దీపాంకర్ దత్తా తీవ్రంగా స్పందించారు. "రాజకీయాలు నేరమయం కావడం ఎంతో తీవ్రమైన అంశం. ఇప్పటికే ఈసీ దీనిపై దృష్టి కేంద్రీకరించి మెరుగైన పరిష్కారం కనుక్కుని ఉంటే బాగుండేది" అని ఆయన వ్యాఖ్యానించారు. దీంతో మూడువారాల్లో ఈ అంశంపై తమ వైఖరి తెలిపేందుకు ఈసీ సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాగే.. ప్రజా ప్రతినిధులపై కేసులను వేగవంతంగా పరిష్కరించే విషయాన్ని హైకోర్టులే పర్యవేక్షించాలని 2023లో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం నిర్ణయించినందువల్ల.. ఆ అంశాన్ని తమ ద్విసభ్య బెంచ్ రీ-ఓపెన్ చేయడం సరైంది కాదని, దీన్ని విస్తృత ధర్మాసనానికి అప్పజెప్పాల్సిందిగా సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నాకు నివేదించాలని న్యాయమూర్తులు నిర్ణయించారు. అయితే, హైకోర్టులు నివేదికలు తెప్పించుకోవడం, వాయిదాలు వేయడం తప్ప ఏమీ చేయడం లేదని, దీని వల్ల ప్రజా ప్రతినిధుల పై కేసుల్లో నిరంతర ఆలస్యం జరుగుతోందని వారు అభిప్రాయపడ్డారు.

**ఆర్టికల్ 14 ఉల్లంఘనే!**

ప్రజాప్రతినిధులపై కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. హైకోర్టులు ఆయా కేసులను పర్యవేక్షిస్తున్నప్పటికీ .. దేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలపై దాఖలైన దాదాపు ఐదు వేల క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని సీనియర్ న్యాయవాది, అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా కోర్టుకు తెలిపారు. "నేరాలకు శిక్షపడ్డ ప్రజా ప్రతినిధులపై ఆరేళ్లపాటు మాత్రమే అనర్హత వేటు వేయాలన్న ప్రజాప్రాతినిధ్యచట్టంలోని సెక్షన్ 8కి రాజ్యాంగబద్ధత ఉందా? శిక్ష పడ్డ ఒక వ్యక్తి రాజకీయ పార్టీ పెట్టి, దానికి పదాధికారిగా కొనసాగడం సరైనదేనా?" అనే ప్రశ్నలను ఈ పిల్ లేవనెత్తిందని ఆయన పేర్కొన్నారు. పది రాష్ట్రాల్లో 12 ప్రత్యేక కోర్టులను నెలకొల్పాలని సుప్రీంకోర్టు 2017లో ఆదేశించిందని, నోడల్ ప్రాసిక్యూషన్ అధికారులను నియమించాలని, కేసుల విచారణ వాయిదా వేయకూడదని, ఎంపీలు, ఎమ్మెల్యేలపై పెండింగ్ క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించేలా పర్యవేక్షిస్తుండాలని 2023 వరకూ అనేక ఆదేశాలు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. "అయినప్పటికీ 42% సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులు కొనసాగడం సిగ్గు చేటు. పలు కేసులు 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి" అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. "చట్టాలు చేసేవారు ఆయాచట్టాల కింద పదవులు నిర్వహిస్తున్న వ్యక్తుల కంటే చాలా పవిత్రంగా, మచ్చలేకుండా ఉండాలి. ఒకసారి వారు నైతిక ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలితే, వారు ఆ పదవిని నిర్వహించడానికి శాశ్వతంగా అనర్హులు కావాలి. అనర్హత కాలాన్ని పరిమితం చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14లో పేర్కొన్న సమానత్వ నిబంధనను ఉల్లంఘించడమే" అని హన్సారియా వాదించారు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా.. "కేసులను పరిష్కరించడంలో జరుగుతున్న ఆలస్యానికి నిర్దిష్ట కారణాలేమిటి?" అని ప్రశ్నించారు. ప్రత్యేక కోర్టులు ఎంపీలు, ఎమ్మెల్యేల కేసులను కాకుండా ఇతర కేసులు విచారిస్తున్నాయని, అవి కూడా తరచూ వాయిదాలు పడుతున్నాయని, నిందితులు హాజరు కావడం లేదని, కోర్టులు సాక్షులకు సమన్లు జారీ చేసినప్పటికీ సరైన సమయంలో, అవసరమైన సమన్లను జారీ చేయడం లేదని ధర్మాసనానికి అమికస్ క్యూరీ తెలిపారు. ఆయన వాదనను జస్టిస్ మన్మోహన్ అంగీకరించలేదు. ప్రత్యేక కోర్టులు ప్రజాప్రతినిధుల కేసుల విచారణకు ప్రాధాన్యం ఇవ్వడంలేదన్న విషయం సరైంది కాదని, దేశమంతా అలా జరుగుతున్నట్టు అమికస్ క్యూరీ చెబుతున్నారని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. కావాలంటే రౌజ్ ఎవెన్యూ కోర్టుల పనితీరును పరిశీలించాలని ఆయన చెప్పారు. ఆయా కోర్టుల్లో మధ్యాహ్నానికే విచారణలు ముగుస్తున్నాయని గుర్తుచేశారు. ప్రతి రాష్ట్రంలోనూ పరిస్థితులు వేర్వేరుగా ఉంటాయని, ఒక్కో రాష్ట్రం పరిస్థితి గురించి వివరించాలని ఆయన అమికస్ క్యూరీని కోరారు.



**అన్ని పార్టీలూ!**

అత్యాచారం, హత్య వంటి తీవ్ర నేరాల్లో దోషులుగా తేలిన 46-48 శాతం మంది 2-3 ఏళ్ల శిక్ష అనంతరం ఎంపీ/ఎమ్మెల్యేగా ఎన్నికై తిరిగి చట్టసభలకు వస్తున్నారని.. ఇది ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్లకు సవాల్‌గా పరిణమించిందని పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ పేర్కొన్నారు. అన్ని పార్టీలూ నేరచరితులను పార్లమెంటుకు పంపుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. అసలు క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు చట్టసభలకు ఎలా తిరిగి వస్తున్నారని.. నేరాలకు శిక్షపడ్డ వారిని చట్టసభల్లో ప్రవేశించేందుకు ఎలా అనుమతిస్తున్నారని.. వారే చట్టాలను రూపొందించడం ఎలా జరుగుతోందని జస్టిస్ దత్తా ప్రశ్నించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం హత్యానేరానికి శిక్ష పడ్డ వ్యక్తి కూడా ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడు కావచ్చని, ఆ పార్టీకి ఈసీ గుర్తు కేటాయిస్తుందని అమికస్ క్యూరీ హన్సారియా తెలిపారు. శిక్ష పడ్డవారు పార్టీ పదవుల్లో ఉండరాదంటూ ఈసీ మార్గదర్శకాలను జారీ చేయవచ్చన్నారు. దీనిపై జస్టిస్ మన్మోహన్ స్పందిస్తూ.. శిక్షపడిన వారు పార్టీ పదవుల్లో ఉండొద్దని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తోనో పార్టీని నిర్వహిస్తారని వ్యాఖ్యానించారు.

# జగన్, భారతి ఆరోపణలు ఖండిస్తున్నా

- రాజకీయ ఉద్దేశాలు, కారణాలతోనే జగన్ కేసు వేశారు
- ఎన్‌సీఎల్‌టీలో తల్లి విజయలక్ష్మి కౌంటర్..
- చెల్లెలు షర్మిలారెడ్డి కూడా..
- బాధతోనే కౌంటర్ వేస్తున్నా: విజయలక్ష్మి
- అంతా చట్టప్రకారమే జరిగింది: షర్మిల
- తదుపరి విచారణ మార్చి 6కి వాయిదా

**అమరావతి/హైదరాబాద్**

'నా కుమారుడు జగన్, కోడలు భారతి చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నాను. నా పిల్లల మధ్య వివాదం కారణంగా నేను కోర్టు గదిలో నిలబడాల్సి రావడం తీవ్రంగా కలచివేస్తోంది. బాధాతప్త హృదయంతో కౌంటర్ దాఖలు చేస్తున్నాను. జగన్, భారతి పేర్కొంటున్న విషయాలు నిరాధారం, సదరు ఆరోపణలు న్యాయసమీక్షకు నిలువవు' అని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయలక్ష్మి పేర్కొన్నారు. కంపెనీ వాటాలను చట్టబద్ధంగా బహుమతిగా ఇస్తూ చేసుకున్న కుటుంబ ఒప్పందంలో.. జాతీయ కంపెనీ చట్ట ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) జోక్యం చేసుకోజాలదని ఆమె, జగన్ చెల్లెలు షర్మిలారెడ్డి తెలిపారు. ఫ్యామిలీ సెటిల్‌మెంట్‌లో జోక్యం చేసుకునే అధికారం దానికి లేదన్నారు. కుటుంబ వివాద పరిష్కారాలు ట్రైబ్యునల్ పరిధిలోకి రావని పేర్కొన్నారు. తనకు తెలియకుండా సరస్వతి పవర్ షేర్లను తన తల్లి, చెల్లి బదిలీ చేసుకున్నారని.. సదరు బదిలీని రద్దు చేసి తన పేరిట, తన భార్య భారతి, తమ కంపెనీ క్లాసిక్ రియాల్టీ పేరిట 51.01 శాతం వాటాలు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలివ్వాలని పేర్కొంటూ జగన్ ఎన్‌సీఎల్‌టీలో పిటిషన్ వేసిన విషయం విదితమే. ఆ షేర్లను తన తల్లికి గిఫ్టుగా ఇచ్చానని.. వాటిని తాను ఎప్పుడైనా వెనక్కి తీసుకోవచ్చని అందులో పేర్కొన్నారు.

సరస్వతి పవర్ ఆస్తులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో తాను గిఫ్ట్‌గా ఇచ్చిన షేర్లను షర్మిలకు బదలాయించడం చట్టవిరుద్ధమన్నారు. ఈ షేర్ల బదలాయింపును అడ్డుకోవాలని కోరారు. అయితే రాజకీయ ఉద్దేశాలు, కారణాలతోనే జగన్ ఎన్‌సీఎల్‌టీలో తప్పుడు కేసు వేశారని విజయలక్ష్మి, షర్మిల పేర్కొన్నారు. ఈ మేరకు ట్రైబ్యునల్‌లో వేర్వేరుగా కౌంటర్లు దాఖలు చేశారు. జగన్ పిటిషన్‌కు ఇద్దరూ 38 పాయింట్లతో ఘాటుగా సమాధానాలిచ్చారు. కుటుంబ వివాదాన్ని కంపెనీ వివాదంగా మార్చారని తెలిపారు. సొంత బిడ్డలపైనే ఎన్‌సీఎల్‌టీలో పిటిషన్ వేయాల్సి రావడం తన గుండెను పిండేసిందని విజయలక్ష్మి పేర్కొన్నారు. 2019 ఆగస్టు 31వ తేదీన కుటుంబం మధ్య జరిగిన 'మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్(ఎంవోయూ)' మేరకే సరస్వతి పవర్ షేర్ల బదలాయింపు జరిగిందన్నారు. కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఎంవోయూలో ఎన్‌సీఎల్‌టీ జోక్యం చేసుకోజాలదన్నారు. షేర్ల బదలాయింపు అంతా చట్టప్రకారమే జరిగిందని వెల్లడించారు. ఎన్‌సీఎల్‌టీని తప్పుదారి పట్టించేలా జగన్ రాజకీయ ప్రేరిత వ్యాజ్యం వేశారని తల్లీ కుమార్తెలు పేర్కొన్నారు. వాటాల బదలాయింపుపై ఆయన చేస్తున్న 'క్లెయిమ్' అంతా తప్పేనని తెలిపారు. ట్రైబ్యునల్‌ను తప్పుదోవ పట్టించేలా పిటిషన్ దాఖలు చేశారన్నారు. చట్టబద్ధంగా జరిగిన ఎంఓయూపై



వాస్తవాలు వివరిస్తూ తాము పొందుపరచిన సాక్ష్యాధారాలను పరిశీలించి.. ఆదేశాలు జారీ చేయాలని ఎన్‌సీఎల్‌టీని వారు అభ్యర్థించారు.

**ట్రైబ్యునల్ విచారణ మార్చి 6కి వాయిదా**

కాగా.. జగన్ పిటిషన్‌పై ఎన్‌సీఎల్‌టీ సోమవారం విచారణ జరిపింది. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది, వైసీపీ రాజ్యసభ ఎంపీ ఎస్.నిరంజన్‌రెడ్డి వర్చువల్‌గా హాజరై వాదనలు వినిపించారు. కౌంటర్లు దాఖలు చేయాలని విజయలక్ష్మి, షర్మిల తదితర ప్రతివాదులకు గత ఏడాది సెప్టెంబరులోనే నోటీసులు జారీచేసినప్పటికీ.. ఇద్దరు మాత్రమే దాఖలు చేశారని పేర్కొన్నారు. అందరూ కౌంటర్లు సమర్పిస్తే తాము రిజాయిండర్ దాఖలు చేస్తామని తెలిపారు. విజయలక్ష్మి, షర్మిల తదితరుల తరఫున న్యాయవాది విశ్వరాజ్ వాదనలు వినిపించారు. ఆన్‌లైన్‌లో తాము కౌంటర్లు దాఖలు చేశామని.. ఒకట్రెండు రోజుల్లో భౌతికంగా సైతం ధర్మాసనానికి సమర్పిస్తామన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న ట్రైబ్యునల్.. తదుపరి విచారణను మార్చి 6కు వాయిదా వేసింది.

## బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి

-మొదటిపేజీ తరువాయి

మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు సహకరించాలని బ్యాంకర్లను కోరారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రభుత్వంతో బ్యాంకులు చేయి కలపాలని సూచించారు.

అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ ప్రముఖ పాత్ర పోషించనుందని... హార్టీకల్చర్, ప్రకృతి వ్యవసాయ రంగాలకు బ్యాంకులు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా, బ్యాంకులు విజన్-2047కి అండగా నిలవాలని కోరారు.

## ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

-మొదటిపేజీ తరువాయి

రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ.. ఎందుకంటే..?

**విజయవాడ :** కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా నగర ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ఆయన పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ రహదారికి ఆయన పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము కోరుతున్నామన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును ఆమె కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సోమవారం లేఖ రాశారు.ల వంగవీటి మోహన్ రంగా ప్రజలకు చేసిన సేవలు అనిర్వచనీయమని వైఎస్ షర్మిల అభివర్ణించారు. సామాజిక న్యాయంపై దృష్టి సారించి.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన వాదించారని ఆమె పేర్కొన్నారు. భూమి లేని వారికి భూ పంపిణీ చేసి.. ప్రజల గుండెల్లో రంగా చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి "వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారిగా పేరు పెట్టాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలంటూ సీఎం చంద్రబాబును రాసిన లేఖలో ఆమెను కోరారు. గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి వరకు..ఈ జాతీయ రహదారిని నిర్మించారన్నారు. సుమారు 47.8 కిలోమీటర్ల మేర దూరమున్న ఈ విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ ఆరు వరుసల జాతీయ రహదారి కారణంగా విజయవాడ వాసులకు ట్రాఫిక్ కష్టాలు కొంత మేర గట్టెక్కుతాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అయిన తర్వాత..అటు గుంటూరు నుంచి విజయవాడ వరకు భారీగా ట్రాఫిక్ ఏర్పడుతోంది. అదీకాక కోల్‌కతా, చెన్నై జాతీయ రహదారి కూడా కావడంతో.. భారీ వాహనాలు సైతం విజయవాడ మహానగరం మీదగా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వేళ.. గుంటూరు జిల్లాలోని మంగళగిరి సమీపంలోని కాజా నుంచి గన్నవరం సమీపంలోని పెద్ద అవుటుపల్లి వరకు ఆరు లైన్లతో జాతీయ రహదారిని నిర్మించారు. దీని వల్ల విజయవాడ మహానగరంలో ట్రాఫిక్ సమస్య దాదాపుగా కనుమరుగుకానుంది. ఇక ఈ జాతీయ రహదారి మరికొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది. అలాంటి సమయంలో.. ఈ రహదారికి వంగవీటి మోహన్ రంగా పేరు పెట్టాలని సీఎం చంద్రబాబుకు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

**కిరణ్ రాయల్ వ్యవహారంలో ఊహించని ట్విస్ట్..**

## ఆరోపణలు చేసిన మహిళ అరెస్ట్..!



**తిరుపతి :**

జనసేన తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్ వ్యవహారం గత రెండు మూడు రోజులుగా హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. తన వద్ద డబ్బులు అప్పుగా తీసుకుని మోసం చేశాడని తిరుపతి మహిళ ఆరోపించడం, సెల్ఫీ వీడియో విడుదల చేయడం, ఆ తర్వాత విడుదలైన పలు వీడియోలు సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం అనూహ్య మలుపు తిరిగింది. కిరణ్ రాయల్‌పై ఆరోపణలు చేసిన మహిళను జైపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. కిరణ్ రాయల్ వ్యవహారంపై సదరు మహిళ సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. తిరుపతిలోని ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. అయితే ఈ ప్రెస్‌మీట్ ముగించుకుని బయటకు రాగానే.. రాజస్థాన్‌కు చెందిన జైపూర్ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కిరణ్ రాయల్‌పై ఆరోపణలు చేసిన మహిళను ఆన్‌లైన్ చీటింగ్ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలిసింది. రాజస్థాన్‌లోని జైపూర్ నుంచి వచ్చిన పోలీసులు.. ప్రెస్‌క్లబ్ నుంచి ఆమె బయటకు రాగానే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక ప్రెస్‌మీట్‌లో సదరు మహిళ కిరణ్ రాయల్ మీద మరిన్ని ఆరోపణలు చేశారు. కిరణ్ రాయల్ మాయమాటలు నమ్మి మోసపోయానని.. ఇప్పుడు పిల్లల భవిష్యత్ కోసమే తన పోరాటమని తెలిపారు. తన వెనుక ఏ పార్టీ లేదని స్పష్టం చేశారు. కిరణ్ రాయల్ నుంచి తనకు ప్రాణ హాని ఉందని ఆరోపించిన మహిళ.. ఈ విషయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనకు న్యాయం చేయాలని కోరారు. మరోవైపు కిరణ్ రాయల్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం కావటంతో జనసేన పార్టీ కూడా చర్యలు చేపట్టింది. ఈ విషయమై పార్టీ అంతర్గత విచారణకు పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అయితే అప్పటి వరకూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని కిరణ్ రాయల్‌కు స్పష్టం చేశారు. అలాగే పార్టీ శ్రేణులకు, కార్యకర్తలు, నేతలకు జనసేన కీలక విజ్ఞప్తి చేసింది. ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి పెట్టాలని సూచించింది. సమాజానికి ఉపయోగం లేని వ్యక్తిగతమైన విషయాలను పక్కనబెట్టాలని స్పష్టం చేసింది. ఈ మేరకు జనసైనికులు, వీరమహిళలు, పార్టీ నేతలకు పపన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదన్న పవన్ కళ్యాణ్యయ చట్టం తన పని తాను చేస్తుందని

స్వర్ణసాగరం



# 14 సంవత్సరాలుగా నీటి పన్ను చెల్లించని ఒక ప్రభుత్వ ఉద్యోగి

## 10 రోజులుగా ఆ వీధిలోని ప్రజలందరికి నీటి సరఫరాను నిలిపివేసిన అధికారులు

## ఇంటి పన్నులు నీటి పన్నుల వసూళ్ల రికార్డులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

## ప్రత్యేక అధికారి పాలనలోనూ మారని తీరు



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 10

మున్సిపల్ కార్యాలయాల్లో పనులు పారదర్శకంగానే జరుగుతున్నాయని ప్రభుత్వం చెబుతున్నా అవన్నీ వట్టి మాటలేనని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీని ఆఫీస్?ను చూస్తే చాలు అర్థమవుతుంది.హుజూర్ నగర్ మున్సిపాలిటీలో ప్రభుత్వ నియమ,నిబంధనలకు తిలోదకాలిస్తూ మున్సిపల్ అధికారులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో 14 సంవత్సరాలుగా నీటి పన్ను చెల్లించని ఒక ప్రభుత్వ ఉద్యోగి నుండి పన్ను బకాయి వసూలు చేయించలేక 10 రోజులుగా ఆ వీధిలోని ప్రజలందరికి నీటి సరఫరాను నిలిపి వేసిన ఘటన పుర ప్రజలను విస్మయానికి గురిచేసింది.పన్నులు చెల్లిస్తున్న తమకు 10 రోజులుగా నీటి సరఫ˘రాను బంద్ చేసిన మున్సిపల్ సిబ్బంది 14 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగి నుండి నీటి పన్ను బకాయి ఎందుకు వసూలు చేయలేదని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.14 సంవత్సరాల నుండి నీటి పన్ను చెల్లించని ఉద్యోగి ఇంట్లో మిషన్ భగీరథ పైప్ లైన్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది పన్నులు చెల్లిస్తున్న తమకు నీటి సరఫరాను ఎలా ఆపుతారని గత 10 రోజులుగా నీళ్లులేక తాము నానా ఇబ్బందులు పడుతున్నమని కాలనీ ప్రజలు మండిపడ్డారు.ఈ విషయమై మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ వినోద్ కుమార్ వివరణ కోరగా తనకు ఏమి తెలియదంటూ నిర్లక్ష్యంగా సమాధానమివ్వడం గమనార్హం.ప్రత్యేక అధికారి పాలనలోనూ మున్సిపల్ అధికారుల వైఖరి మారకపోవడం శోచనీయమని మున్సిపాలిటీ కార్యాలయంలో ఇంటి పన్నులు,నీటి పన్నుల వసూళ్ల రికార్డులు,బిల్లుల చెల్లింపులకు సంబంధించిన దస్త్రాలను విజిలెన్స్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తే తమ అధికారం అడ్డుపెట్టుకొని మున్సిపల్ అధికారులు అడ్డగోలుగా చేసిన అక్రమాలు వెలుగులోకి వస్తాయని పుర ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు.




తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



ఎస్ ఐ కే స్వప్న

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 10:

మందుబాబులు ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే స్వప్న పేర్కొన్నారు. మండలంలోని పురుగుల గ్రామంలో ఖాళీ ప్రదేశాలలో మందుబాబులు మద్యం సేవించి ప్లాస్టిక్ కవర్లు, మద్యం సీసాలు వేసి అపరిశుభ్రం చేసిన ప్రదేశాలను సోమవారం అని గుర్తించి పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై నిఘా ఉంచి కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైన వారి లైసెన్సులను రద్దు చేశారా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్ల వెంబడి మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. మందుబాబులు పరిసరాలను అపరిశుభ్రం చేసి పర్యావరణానికి హాని కలిగించే పనులు చేస్తే వారిని ఉపేక్షించేది లేదన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో మద్యం సేవించే ప్రదేశాలపై నిఘా ఉంచి కేసులు నమోదు చేస్తామని సూచించారు. అనంతరం ప్లాస్టిక్ కవర్లు , సీసాలను జేసీబీ సహాయంతో పరిశుభ్రం చేయించారు. ఇవి వెంట హెడ్ కానిస్టేబుల్ పెంచలయ్య, సిబ్బంది ఉన్నారు

# స్విమ్స్ ఆధ్వర్యంలో కెవిబి పురం పిహెచ్ సి పరిధిలోని రాజులకండ్రిగ, ఎగువపూడిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్






స్వర్ణ సాగరం కె వి బి పురం:

స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం కెవిబి పురం పిహెచ్ సి పరిధిలోని ఎం.ఎ.రాజులకండ్రిగ విలేజ్ హెల్త్ సెంటర్, ఎగువపూడిలోని ఎంపియుపి పాఠశాలలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సిబ్బంది క్యాన్సర్ వ్యాధిపై చిత్రపటాల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.కెవిబి పురం పిహెచ్ సి పరిధిలో ఫిబ్రవరి 11న ఆర్తై, సదాశివపురంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జరుగనున్నాయి.ఈ కార్యక్రమాల్లో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కఠారి కుమార్, డాక్టర్ వాణి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్యభాను, సర్పంచులు ఎం.వెంకటేశ్వర్లు, చెంగమ్మ, పంచాయతీ కార్యదర్శి దినకర్, స్థానిక నాయకులు రామాంజుల నాయుడు, మణి, రామారావు, ఎంపిహెచ్ఈఓ రవిచంద్రరాజు, పిహెచ్ ఎన్ ఎస్.వెంకటమ్మ, ఎంఎల్ హెచ్ పిలు హిమబిందు, భార్గవి, ఏఎన్ఎంలు వి.అనూరాధ, మోహనలత, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రైతు డిజిటల్ గుర్తింపు కార్డు పొందాలి



వ్యవసాయ మండల అధికారి మురళి

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు వ్యవసాయ మండల అధికారి మురళిడిజిటల్ గుర్తింపు కార్డు కోసం మండలంలోని రైతులందరూ రిజిస్టర్ జాబితాలో వారి పేరును నమోదు చేయించుకోవాలని కోరారు. సోమవారం స్థానిక ఆత్మ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో డిజిటల్ కార్డు మంజూరుపై వివరించారు. రైతులు వారికి సంబంధించిన రైతు సేవ కేంద్రాల వద్దకు వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రిజిస్టర్ చేయించుకోవాల్సి ఉందన్నారు.ఇందుకు రైతులకు సంబంధించిన ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్కు అనుసంధానించిన మొబైల్ ఫోను తీసుకెళ్లాలన్నారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా రైతులకు సార్వత్రిక డిజిటల్ గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తుందన్నారు. డిజిటల్ గుర్తింపు కార్డులో విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటుందన్నారు.వీటి ఆధారంగానే పంటల బీమా,పీఎం కిసాన్ యోజన, పంట నష్ట పరిహారాలు,అన్నదాత సుఖీభవ, రైతులపై వ్యవసాయ యాంత్రిక పరికరాలు తదితర ప్రభుత్వ అమలు చేసే వ్యవసాయ పథకాలు వర్తిస్తుందన్నారు. ఫిబ్రవరి 28వ తేదీ లోపల మండల రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సహాయకులను సంప్రదించి వారి పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఇందుకు సంబంధించి కూడా ప్రతి గ్రామంలోనూ ఫిబ్రవరి 10వ తేదీ నుంచి నెల ఆఖరి వరకు షెడ్యూల్ ప్రకారం గ్రామ వ్యవసాయ సహాయకులు,వీఆర్వోలు,వీఆర్ఏలు అందుబాటులో ఉంటారని ఆయన వివరించారు .మండలంలో దాదాపు 5000 మంది రైతులు ఉన్నట్టు పేర్కొన్నారు. ముఖ్యంగా పీఎం కిసాన్ యోజన సొమ్ము జమ కావాలంటే లబ్ధిదారులైన 3000 మంది రైతులు వెంటనే వారి పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలని ఆయన కోరారు.

# నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమం

ఐరాల, ఫిబ్రవరి 10 స్వర్ణసాగరం



ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పొలకల జడ్పీ హైస్కూల్ నందు వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో , పొలకల పంచాయతీ ఉపసర్పంచ్ సురేంద్ర నాయుడు చేతుల మీదుగా నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు, ఆల్బెండొజోల మాత్రలు మింగించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ గురించి, అనీమియా , హ్యాండ్ వాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ టి మౌనిక, ఏఎన్ఎం జ్యోతిర్మయి , పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్త రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన 92శాతం ఫలించిందన్న మెడికల్ ఆఫీసర్



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10

రేణిగుంట మండలం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలోని అన్ని కేంద్రాలలో కలిపి 21529 మంది పిల్లలకు నులిపురుగుల నిర్మూలించే ఆల్బెండజోల్ 400మి.గ్రా మాత్రలను రేణిగుంట పీ హెచ్ సీ డా.ఛత్ర ప్రకాష్ రెడ్డి సూచాలన మేరకు ఇవ్వటం జరిగింది, మండలంలోని 92% పిల్లలకు ఇచ్చినట్టు డా తెలిపారు. మిగిలిన పిల్లలకు 17.02.25 వ తేది ఇస్తున్నట్టు డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి తెలిపారు.

# కనుల పండుగగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి కల్యాణోత్సవం



వి.కోట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10

చిత్తూరు జిల్లా వికోట మండలంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి కల్యాణోత్సవం కనుల పండుగ నిర్వహించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు ఉదయాన్నే స్వామివారికి విశ్వబ్రాహ్మణ సంఘం వారిచే కాశి యాత్ర నిర్వహించారు. ఆపై సాయంత్రం ఆలయ మండపంలో సర్పంచ్ పిఎన్ లక్ష్మి కుటుంబ సభ్యులచే స్వామివారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు పెద్ద ఎత్తున మహిళలు తరలి రావడంతో ఆలయం భక్తులతో సందడిగా మారింది. రాత్రికి ఉత్సవమూర్తులు గరుడ వాహనంపై పట్టణలో స్వామివారు ఊరేగుతారని పురోహితులు వివరించారు

# పాఠశాల ప్రాంగణంలో నాసిరకంగా వాటర్ హార్వెస్టింగ్

## ఏడాది పూర్తికాకమునుపే దెబ్బతిన్న వాటర్ పైపులు

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో వర్షపు నీరు సంరక్షణ,భూగర్భ జలాలను పెంచాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో పలుచోట్ల వాటర్ హార్వెస్టింగ్ పనులు చేపట్టి పూర్తి చేశారు.అయితే ఇందుకు సంబంధించిన పనులు నాసిరకంగా జరగడం వల్ల వర్షపు నీటి సంరక్షణ లక్ష్యం నీరు కారుతోంది. ఇందుకు సత్యవేడు పట్టణం బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో చేపట్టి పూర్తిచేసిన వాటర్ హార్వెస్టింగ్ పనులే నిదర్శనంగా నిలుస్తోంది.ఇక్కడ పాఠశాల పైకప్పు నుండి వచ్చే వర్షపు నీటిని సేకరించి భూగర్భంలోకి మళ్లించడానికి 2023లో అప్పటి ప్రభుత్వం వాటర్ హార్వెస్టింగ్ పనులకు గాను ఉపాధి హామీ పథకంలో దాదాపు 67 వేల రూపాయలు అంచనా వ్యయంతో ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో అదే ఏడాది వాటర్ హార్వెస్టింగ్ పనులను సంబంధిత గుత్తేదారుడు చేపట్టారు.ఇందులో భాగంగానే ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి పూర్తి చేయడం జరిగింది.దీంతోపాటు పాఠశాల పైకప్పు నుంచి వచ్చే వర్షపు నీటిని ఇంకుడు గుంతకు




మళ్లించడానికి పైప్ లైన్ ఏర్పాటు చేశారు. అయితే పాఠశాల పైకప్పు నుంచి ఇంకుడు గుంత వరకు ఏర్పాటుచేసిన పైపులు దెబ్బతింది.పైగా పైపులు ఏర్పాటుకు తీసిన గుంతలను పూర్చకుండానే వదిలేసారు. దీంతో ఒక్కరోజు కూడా పాఠశాల పైకప్పు నుంచి జాలువారిన వర్షపు నీరు ఇంకుడు గుంతలోకి పారినట్లు లేదు.ఈ పాఠశాల ప్రాంగణంలో చేపట్టిన వాటర్ హార్వెస్టింగ్ పనులు నాసిరకంగా చోటు చేసుకోవడం వల్ల లక్ష్యం నీరు కారుతోంది.వాటర్ హార్వెస్టింగ్ పనులు ఇక్కడ నాసిరకంగా జరిగిన సంబంధిత ఉపాధి హామీ ఇంజనీర్లు కళ్ళు మూసుకొని బిల్లులు మంజూరు చేయడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వర్షపు నీటిని ఒడిసి పట్టి ఎక్కడికక్కడే భూగర్భ జలాలు పెంచడానికి గత ప్రభుత్వం వాటర్ హార్వెస్టింగ్ పనులు చేపట్టింది. అయితే పనుల్లో నాణ్యత లోపించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో బీసీ కాలనీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ నిరుపయోగంగా మారి అసలు లక్ష్యం దెబ్బతింది. ఇక్కడ ఈ వాటర్ హార్వెస్టింగ్ పనులకు దాదాపు 50 వేల రూపాయలు సంబంధిత గుత్తేదారుడుకు చెల్లించిన ప్రయోజనం లేకపోవడంపై సర్వత్ర విమర్శలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారుల స్పందించి పాఠశాల ప్రాంగణంలో నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను వినియోగంలోకి తీసుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రోడ్డు భద్రత - హెల్మెట్ వినియోగం పై అవగాహన

ఎస్.ఐ. శ్రీకాంత్ రెడ్డి

స్వర్ణ సాగరం ఏర్పేడు :-



సిఐ జయచంద్ర ఆదేశాల మేరకు జిల్లాపరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల బండారుపల్లి ప్రధానోపాధ్యాయులు నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్.ఐ. శ్రీకాంత్ రెడ్డి రోడ్డు భద్రత హెల్మెట్ వినియోగం పై అవగాహన పై విద్యార్థిని,విద్యార్థులకు వాళ్ళ తల్లి తండ్రులకు మద్యం సేవించి హెల్మెట్ ధరించకుండా డ్రైవింగ్ చేయకూడదని ట్రిబ్యూల్స్ డ్రైవింగ్ ,స్పీడ్ గాడ్రైవ్ చేయకూడదని ఫ్యామిలీ అందరూ పేరెంట్స్ పైన ఆధారపడి ఉంటారని పిల్లలు తల్లితండ్రులు తమ పిల్లలకు చెప్పాలని జాగ్రత్తగా ఇల్లు చేరాలని తెలిపారు.కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు నిర్మల్ కుమార్,పోలీస్ కానిస్టేబుల్ రమేష్ బాబు,ఉపాధ్యాయులు గుణశేఖరెడ్డి ,సుబ్రమణ్యం , ద్వారకనాథ్ రెడ్డి, సురేష్ బాబు,రాధకుమారి,వెంకటేశులు, ఉమా మహేశ్వర్,రామచంద్రయ్య,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు .

## ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగులు నిర్మూలన ఎంపీడీవో నాగరాజు



పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10

ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగులను నిర్మూలన చేయొచ్చని ఎంపీడీవో నాగరాజు అన్నారు సోమవారం ఎంపిడిఓ నాగరాజు గారిచే ఈరోజు మధ్యాహ్నం ఎంపీపీ ప్రాథమిక పాఠశాల నందు పిల్లలకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్య క్రమం సందర్భంగా ఆల్బెండ జోల్ మాత్రలను మింగించారు, తదుపరి మండల విద్యా శాఖాధికారి మిగతా పిల్లలకు మాత్రలను మిం గించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ప్రియాంక, ఎంబిబిఎస్ డాక్టర్ ప్రవీణ ఎంబిబిఎస్ మెడికల్ ఆఫీసర్స్ మరియు శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, విష్ణు దేవి, ఏఎన్ఎం లు విజయ కుమారి, ఫర్జానా ఆశా కార్య కర్తలు, స్కూల్ టీచర్లు, ఆర్ వి ఎస్ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 86 మంది పిల్లలకు మాత్రలు ఇచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న పింఛన్ల తనిఖీ



స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో సామాజిక భద్రత పింఛన్ల తనిఖీ కొనసాగుతోంది.ఇందులో భాగంగా ప్రతిభవంతుల పింఛన్లను వైద్యులు పరిశీలిస్తున్నారు.స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్,వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ పర్యవేక్షణలో పింఛన్ల తనిఖీ జరుగుతోంది.ఈ నేపథ్యంలో చంద్రగిరి కమ్యూనిటీ వైద్యశాల ఆర్థోపెడిషన్ డాక్టర్ పావన్ పింఛన్ల తనిఖీ చేస్తున్నారు రోజుకు 50 కేసులను పరిశీలించి ప్రతిభవంతుల అంగవైకల్యాసాతాన్ని నమోదు చేయడం జరుగుతుంది.అర్హత లేని వారికి కూడా పింఛన్ సొమ్ము అందుతున్నట్టు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం దీనిపై తనిఖీ చేపట్టింది.ఇప్పటికే మండలంలో పెరాలసిస్,డయాలసిస్కు సంబంధించి లబ్ధిదారులకు అందుతున్న పింఛన్ తనిఖీ పూర్తయ్యాయి.ఇప్పటివరకు అంగ వికలాంగులకు సంబంధించి 150 మంది లబ్ధిదారుల తనిఖీ పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ గోవర్ధన్,వెల్ఫేర్ అసిస్టెంట్ ముత్యాలయ్య, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కోటీశ్వరి ఉన్నారు

## సచివాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఎంపీడీవో విజయలక్ష్మి

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 10:

గ్రామపంచాయతీలో ని సచివాలయాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని ఇనుగుంట ఆర్మేనిపాడు, కర్రబల్లవోలు సచివాలయాలను ఎంపీడీవో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని వేయ ప్రయాసలు, ఖర్చులను తగ్గించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముఖ్యమైన సర్వేలను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. సర్వేలు చేసే విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీలక్ష్మి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధి కై చేస్తున్న కృషి బేష్ అంటున్న ఏజెన్సీ గిరిజనులు.

పోలవరం ఫిబ్రవరి 10 (స్వర్ణ సాగరం )



చిర్రి బాలరాజు శాసనసభ్యులుగా ఎన్నిక కాబడినప్పుడు అసెంబ్లీలో మొట్టమొదట గిరిజనుల పరిస్థితుల పై గళం విప్పిన ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఏజెన్సీలో గతంలో రద్దు కాబడిన జీవో నెంబర్ 3 నీ మరల పునరుద్ధరించాలని గళం విప్పిన ఘనత ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నని జాతీయ ప్రాజెక్టు పోలవరం కు సర్వస్వం త్యాగం చేసిన గిరిజన నిర్వాసితుల గోడు ను అసెంబ్లీలో వినిపించి వారికి రావలసిన ప్యాకేజీ ధనం ను ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దే నని ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సీ తీసి గిరిజనులకు న్యాయం చేయాలని పోరాడిన ఏకైక వ్యక్తి చిర్రి బాలరాజు గిరిజన చట్టాల పటిష్టతకు గిరిజనుల పరిరక్షణకు మీరు చేసే కృషి ఎనలేనిది అంటున్న ఏజెన్సీలోని గిరిజనులు.

# మెరిసిన “మిస్టర్ ఆంధ్రా శివాజీ

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10



రాష్ట్రీయ దేహ దారుఢ్య పోటీల్లో బంగారు పతాకం కైవసం.తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలం అక్కింపాలెంకు చెందిన బాడీ బిల్డర్ వెట్టి శివాజీ రాష్ట్రీయ దేహదారుఢ్య పోటీల్లో సత్తా చాటారు.శ్రీకాకుళం నగరంలోని పీఎస్ఎన్ఎం పాఠశాలలో రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోషియేషన్ అసోషియేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రీయ దేహదారుఢ్య పోటీల్లో వెట్టి శివాజీ పాల్గొన్నారు.ఈ పోటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 210 మంది బాడీ బిల్డర్ లు పాల్గొనగా, 85 కేజీ విభాగంలో బంగారు పతాకంతో పాటుగా, “మిస్టర్ ఆంధ్రా” టైటిల్ విన్నర్ గా నిలిచిన వెట్టి శివాజీ మరో మారు కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మిస్టర్ యూనివర్స్ వంటి పలు గొప్ప పతాకాలను కైవసం చేసుకున్న శివాజీ, రాష్ట్ర స్థాయిలో 33వ సారి మిస్టర్ ఆంధ్రా టైటిల్ ను కైవసం చేసుకోవడం ప్రశంసనీయం. మిస్టర్ ఆంధ్రా” కు అభినందనల వెల్లువ రాష్ట్రీయ దేహదారుఢ్య పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి బంగారు పతాకంను సాధించడమే కాక, “మిస్టర్ ఆంధ్రా “ టైటిల్ విన్నర్ గా నిలిచిన వెట్టి శివాజీ కి పట్టణ పుర ప్రజలు, స్నేహితులు, పలువురు పెద్ధలు , అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తో అభినందించారు. మారుమూల ప్రాంతం నుంచి రాష్ట్రీయ స్థాయిలో నిలిచిన వెట్టి శివాజీ నేటి యువతారానికి స్ఫూర్తి దాయకమని ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.పట్టుదల, కఠోర దీక్ష, నిరంతర కృషి శివాజీ విజయానికి తొలిమెట్టుగా నిలిచిందని, ఇలాగే మరెన్నో విజయాలతో ముందుకు సాగాలని , మండల ప్రజలు , అభిమానులు ఆకాంక్షిస్తు న్నా రు.

## శరవేగంగా జరుగుతున్న కలత్తూరు తారు రోడ్డు నిర్మాణ పనులు...!!



### పది రోజుల్లో కేవీబీపురం నుంచి కలతూరు వరకు తారు రోడ్డు, సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తా...!!

### కాంట్రాక్టర్ కనపర్తి గోపీనాథ్ రెడ్డి వెల్లడి

స్వర్ణసాగరం కెవిబిపురం:

కే వి బి పురం మండల కేంద్రం నుంచి కలతూరు వరకు ప్రభుత్వం మంజూరు చేసిన 75 లక్షల రూపాయల నిధులతో నిర్మితమవుతున్న తార రోడ్డు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందుల పడ్డ కలతూరు, స్వర్ణ లింగేశ్వరపురం, వేములపూడి, ఆదవరం గ్రామస్తులు ప్రస్తుతం ఉమ్మడి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తిరుపతి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డిరోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న నేపథ్యంలో ఆ గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గోపీనాథ్ రెడ్డి రోడ్డు నిర్మాణ పనులను శనివారం పరిశీలించారు. నాణ్యతకు ఎక్కడ లోటు లేకుండా అనుకున్న దానికన్నా మరింత నాణ్యతగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సిమెంట్ రోడ్డు తారు రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో పది రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు ఏది ఏమైనప్పటికీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న తరుణంలో ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు

## నెల్లూరు ఆర్టీసీలో సర్వేపల్లి బస్ స్టాపింగ్ మార్చాలి



### దుర్గంధం దోమలతో ప్రయాణికులు

### సంతకాల సేకరణలో జనసేన పార్టీ సమన్వయకర్త బి సురేష్ నాయుడు

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10

నెల్లూరు ప్రధాన ఆర్టీసీ డిపో నుంచిగొలగమూడి, సర్వేపల్లి, కసుమూరు వైపు పలు గ్రామాలకు వెళ్లే బస్సులు కోసం వేచి ఉండే ప్రయాణికులు ప్రస్తుత స్టాపింగ్ వద్ద దుర్వాసనకి ఎంతో ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా వర్షం వస్తే బస్ స్టాప్ లో కూర్చునే దానికి కూడా వసతి లేని పరిస్థితి కనీసం ఫ్యాన్లు కూడా తిరగవు దోమలు కుట్టి అల్లాడిపోయే పరిస్థితి వీటన్నిటిని గమనించి ప్రయాణికుల దగ్గర సోమవారం కూటమిలో భాగమైన జనసేన పార్టీ నుంచి సంతకాలను సేకరించడం జరిగింది. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది. త్వరితగతిన ప్రయాణికుల ఇబ్బందులను గమనించి సర్వేపల్లి వైపు వెళ్లే బస్సులు ఆగు స్థలాన్ని ఆధునికరించే విధంగా ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేచి ఉండు స్థలానికి సంబంధించి కనీస వసతులు కల్పించే విధంగా మా వంతు మేము ప్రజల కోసం ప్రయాణికుల కోసం కృషి చేస్తామని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, సుమన్ ,చిన్న, మనుబోలు మండల నాయకులు శీను, నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## చెరుకు రైతుల బకాయిలు చెల్లించండి



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘండిమాండ్

స్వర్ణ సాగరం కె వి బి పురం:

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చెరుకు రైతులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఆరు సంవత్సరాలుగా నింద్ర మండలంలోని నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం 35 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించకుండా మోసం చేశారని అలాగే బుచ్చినాయుడు కండ్రిగ మండలం లోని మయూర షుగర్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు 20 కోట్ల రూపాయలు చెల్లించకుండా మోసం చేశారని తెలిపారు రైతులకు యాజమాన్యాలు చెల్లించాల్సిన బకాయిలపై గత వైసిపి ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదని విమర్శించారు గత సార్వత్రిక ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో జిల్లాలోని రైతులకు అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి నేటికీ పది నెలలు గడిచినప్పటికీ బకాయిలు చెల్లించలేదని విమర్శించారు ఆరు సంవత్సరాలగా రైతులు తమకు రావాల్సిన బకాయిలు రాకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకు పోయారని ఆవేదన వ్యక్తం చేశారు

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవము

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి10



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని(ఎన్డిడి)పురస్కరించుకొని, పెద్ద పాండూరు ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ లావణ్య ఆధ్వర్యంలో పిల్లలకు మాత్రలు ఇచ్చారు.పిల్లలలో రక్తహీనత తగ్గించి,విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి,వారి విద్యా పనితీరును మెరుగుపరచడం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని డాక్టర్ లావణ్య అన్నారు.ఈ కార్యక్రమంలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ 400మి. గ్రా టాబ్లెట్ అందించనున్నామని తెలిపారు.స్కూల్స్, అంగన్వాడీలు,ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో 100% నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారని అన్నారు.ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికివిద్య,ఐసిడిఎస్,మున్సిపల్,పంచాయతీ రాజ్,ఆరోగ్య శాఖల అధికారులు,మెడికల్ ఆఫీసర్లు,ఆశా,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు,ఉపాధ్యా ులు ,అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని ఆమె అన్నారు. వరదయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ద్వైత,డాక్టర్ ఉదయ్ కుమార్,ఎంఈఓ సరస్వతి, గున్నయ్య,హెచ్ ఎం రమణయ్య,ఈఓ బసిరెడ్డి,సిహెచ్ఓ మధుసూదన్,సూపర్వైజర్ జయలక్ష్మి,పాండూరు కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పవన కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న పింఛన్ల తనిఖీ



సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10

సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో సామాజిక భద్రత పింఛన్ల తనిఖీ కొనసాగుతోంది.ఇందులో భాగంగా ప్రతిభవంతుల పింఛన్లను వైద్యులు పరిశీలిస్తున్నారు.స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్,వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ పర్యవేక్షణలో పింఛన్ల తనిఖీ జరుగుతోంది.ఈ నేపథ్యంలో చంద్రగిరి కమ్యూనిటీ వైద్యశాల ఆర్థోపెడిషన్ డాక్టర్ పావన్ పింఛన్ల తనిఖీ చేస్తున్నారు రోజుకు 50 కేసులను పరిశీలించి ప్రతిభవంతుల అంగవైకల్యాసాతాన్ని నమోదు చేయడం జరుగుతుంది.అర్హత లేని వారికి కూడా పింఛన్ సొమ్ము అందుతున్నట్టు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం దీనిపై తనిఖీ చేపట్టింది.ఇప్పటికే మండలంలో పెరాలసిస్,డయాలసిస్కు సంబంధించి లబ్ధిదారులకు అందుతున్న పింఛన్ తనిఖీ పూర్తయ్యాయి.ఇప్పటివరకు అంగ వికలాంగులకు సంబంధించి 150 మంది లబ్ధిదారుల తనిఖీ పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ గోవర్ధన్,వెల్ఫేర్ అసిస్టెంట్ ముత్యాలయ్య, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కోటీశ్వరి తదితరులు ఉన్నారు

# నులిపురుగులతో చిన్నారుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం

**డా.పి.రీనా భారతి,**
**యు.పి.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్.**

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10



వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంగళరావునగర్, నగర పాలక ఉన్నత పాఠశాల (తాతయ్యబడి) నందు జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంగళరావునగర్ యు.పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్.పి.రీనా భారతి మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగా పిల్లల్లో నులిపురుగుల సమస్య తీవ్రంగా ఉంటుందని, దీని కారణంగా రక్తహీనతకులోనై చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంతేకాక పౌష్టికాహార లోపం కూడా ఏర్పడుతుందని ఈ కారణంగా చదువులపై శ్రద్ధ పెట్టలేకపోవడం, చిన్నచిన్న వ్యాధులకి ఇంటిపట్టున ఉండాల్సిన పరిస్థితి వస్తుందని, కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో బడిపిల్లల్లో నులిపురుగుల నివారణ చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీ జాతీయ నిలుపురుగుల నివారణ దినంగా నిర్వహిస్తున్నదని అన్నారు, ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత పాటించకపోవడంతో ఏలిక పాములు, కొంకి పురుగులు, నులిపురుగులు పిల్లలపై ప్రభావం చూపుతున్నాయని, దీనివల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ఈవ్యాధి పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదకరమైన అతిసార వంటి వ్యాధులు బారిన పడే అవకాశం ఉంటుందని, శారీరక పెరుగుదలపై కూడా దీని ప్రభావం చూపుతుందని తెలిపారు. మరోక యు.పి.హెచ్.సి వైద్యాధికారి టి.దీప్తి మాట్లాడుతూ పిల్లల్లో ఎవరికైనా కడుపుబ్బరం, అతిసార వ్యాధి గురికావడం, తీవ్రమైన కడుపునొప్పి, శ్వాస ఆడక పోవడం, బరువు తగ్గిపోవడం, జ్వరం తీవ్రత, ఆకలి లేకపోవడం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలని, వ్యాధి రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజనం ముందు మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, ఆరు బయట ప్రదేశాల్లో మల విసర్జన చేయరాదని, బహిర్భూమికి వెళ్ళినప్పుడు చెప్పులు తప్పక వాడాలని, క్రమం తప్పకుండా గోళ్ళు కత్తిరించుకోవాలని, పండ్లు, కూరగాయలు శుభ్రంగా కడిగి తీసుకోవాలని, కలుషితం కానీ పరిశుభ్రమైన నీటిని తాగాలని, భుజించే ఆహారంపై మూతలు ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం సి.వెంకట్రావు, ఏఎన్ఎం అమరావతి, ఆశ వర్కర్స్ గాయత్రి, అమ్మణీ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్లకు ఘన సన్మానం

ఐరాల ,ఫిబ్రవరి 10 స్వర్ణ సాగరం



సోమవారం తిరుమల శ్రీ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి దర్శనార్థం కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డా.పెదపూడి విజయ్ కుమార్ కి స్థానిక జనసేన,కూటమి నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలకడంతో పాటు గజమాలలతో మరియు దుస్సాలువలతో ఘన సన్మానం చేశారు. వీరికి మహేష్ స్వేరో అంబేద్కర్ మరియు వినాయకస్వామి చిత్రపటంతో పాటు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ప్రసాదాన్ని అందించారు. వీరితోపాటు మాలకార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మరియు జనసేన గంగాధర్ నెల్లూరు ఇన్చార్జి పొన్న యుగంధర్ మరియు టిడిపి అధికార ప్రతినిధి,మాల కార్పొరేషన్ డైరెక్టర్ పూరిమిట్ల కుమారి పాల్గొన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో దళితులకు ముఖ్యంగా మాల సామాజిక వర్గానికి ఆర్థిక అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని, గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా,దళితులకు ప్రత్యేక పథకాలు అమలు చేయడంతో పాటు,యువతి యువకులకు స్వయం ఉపాధి పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు. డా పొన్న యుగంధర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి ఉపాధి అవకాశాల పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు వేసేలా చొరవ చూపిస్తామని తెలిపారు. పూరిమిట్ల కుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులకు తప్పకుండా మేలు జరుగుతుందని మాల కార్పొరేషన్ ద్వారా అందరికీ తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో మాట్లాడుతూ ఉమ్మడి కూటమిలో ఉన్నత విద్యావంతులు, నిరంతరం పేద,బడుగు,బలహీన వర్గాల పట్ల అండగా నిలుస్తూ,ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న యువ నాయకులు పెదపూడి విజయ్ కుమార్, పొన్న యుగంధర్,కుమారి లాంటి నాయకులకు మాల కార్పొరేషన్ లో ఉన్నత పదవులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,చైర్మన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మాల సామాజిక వర్గానికి ఎంతో మేలు జరుగుతుందని, భవిష్యత్తులో స్వయం ఉపాధి చేసే యువతి యువకుల సంఖ్య రెట్టింపు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అజిత్ కుమార్,పవన్, యువరాజ్,దినేష్, కిరణ్,కిరణ్ కుమార్,ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల ను ండి కూటమి నాయకులు, కార్యకర్తలు,మేధావులు, పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి అధ్యయన తరగతులు



పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10

పూతలపట్టు గ్రంథాలయంలో ఈరోజు సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు భారత రాజ్యాంగం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన తరగతులు పూతలపట్టు సర్పంచి మాసలమని గారి చేతుల మీదుగా పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రంధాల అధికారి తాళ్ల రవీంద్రబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి సర్పంచ్ శ్రీ మాస్లమణి మాట్లాడుతూ త్యాగశీలి ఆయన చేసినటువంటి సేవలు మర్చిపోలేనివని ఈరోజు కూడా పేదవారిపైనా ఆయన చూపినటువంటి తను కొవ్వొత్తిలా కరిగిపోతూ తన జాతికి వెలుగునిచ్చారు అన్నారు. అదేవిధంగా జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని లేకుంటే మా జీవితాలు లేవు అన్నారు. రిటైర్డ్ ఆర్టీసీ కంట్రోలర్ మాసలమణి మాట్లాడుతూ పేదల పెన్నిధి ఆశాజ్యోతి జీవితం అంతా కూడా దళిత జాతి జ్యోతిగా మారిపోయారు అన్నారు. ఆ కణం బట్టు బట్టు సర్పంచ్ ఎమ్మెస్ మనీ మాట్లాడుతూ అంబేద్కర్ అంటే నాకు పిచ్చి అన్నారు వారి బాటలోనే నా జీవితం పయనం చేస్తాను అన్నారు. జూనియర్ కాలేజీ లెక్చరర్ శ్రీ సత్యనారాయణ గారు మాట్లాడుతూ అంబేద్కర్ పడినటువంటి కష్టాలు నష్టాలు తన జాతి ముందుకు రావాలని తన జాతి కోసం ఈ రథం ముందుకు సాగాలి అని ఆయన బాధపడ్డారు అన్నారు జాతి కోసం కష్టపడినటువంటి రెయ్యింపగలు చేసిన ప్రయత్నాలు అన్నీ కూడా నా ఉద్యోగస్తులు అందరూ ముందుకు తీసుకుపోతారు అని ఆశించారు. అంబేద్కర్ గారు తను హిందువుగా పుట్టిన చనిపోయేటప్పుడు హిందువుగా చనిపోను అన్నారు. అందుకే ఆయన బౌద్ధ మతాన్ని స్వీకరించారు ముందుకు తీసుకోవాలి ఎవరైనా ఉంటారేమో అని ఎదురు చూశారన్నారు అదేవిధంగా ఉపాధ్యాయులు నాదముని మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లవేళల సేవ చేయడానికి నేనే ముందు అందులో ఉంటాను అన్నారు. ఐరాల ప్రభాకర్ మాట్లాడుతూ ఓటే మన ఆయుధం అన్నారు దానిని గుర్తించి ఎవరైతే వేస్తే వాళ్లే రాజ్యాంగానికి దోహదం చేసిన వారు అవుతారన్నారు. ఐరాల విశ్వనాథం మాట్లాడుతూ ఉద్యమాలు చేస్తేనే తప్ప మన జీవితాలు బాగుపడవు అన్నారు ఎంపీటీసీ షణ్ముగం మాట్లాడుతూ ఎల్లవేళలా దళిత జాతికి నేనెప్పుడూ చేయూతనందిస్తాను అన్నారు. బయటపల్లె పంచాయతీ సర్పంచ్ శ్రీ బాలాజీ మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని ఇచ్చి పేదవారికి ఎంతో మేలు చేసినారు అన్నారు. గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబు భారత రాజ్యాంగం యొక్క విలువలు తెలుసుకోవాలన్నారు ప్రాథమిక హక్కులు ప్రాథమిక సూత్రాలు ఇవన్నీ ప్రతి ఒక్క ప్రజలు కూడా తెలుసుకోవాలని భారత రాజ్యాంగాన్ని చదవాలని పిలుపునిచ్చారు

# ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగులు నిర్మూలన

ఏఎన్ఎం మనోరమ..

కోవూరు, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10



ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగులను నిర్మూలన చేయొచ్చని ఏఎన్ఎం మనోరమ అన్నారు సోమవారం కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, పొదార్ ఇంటర్నేషనల్ స్కూల్, స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్ములన కార్య క్రమం సందర్భంగా విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కి వెళ్లే విద్యార్థుల నుంచి కళాశాలకు వెళ్లే విద్యార్థుల వరకు అందరికీ ఫిబ్రవరి 10 మాత్రలు ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలినవారికి ఫిబ్రవరి 17వ తేదీన మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రక్తహీనత నిర్మూలనకు, శరీరానికి పూర్తి పోషకాలు అందేందుకు ఈ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆమె వెంట ఆశాలు అపర్ణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక పాలెం లో "ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రోగ్రాం"

## రైతాంగానికి అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10



మండలంలోనిఇసుక పాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో భూ ఆధార్ లేక ఫార్మర్ రిజిస్ట్రీ ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకుల రాజకుమార్ వ్యవసాయ, అధికారి శిరీష రాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు షర్మిల,సుమంత్,విద్యాసాగర్, వినీల్ మరియు రైతులు పాల్గొన్నారు . సహాయ వ్యవసాయ సంచాలకులు రాజకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ అనే ప్రోగ్రాము ఎవరైతే రైతులు భూమిని కలిగి ఉన్నారో అటువంటి రైతులు వారు తమకు కలిగిన భూమి వివరాలను ప్రతి రైతు సేవ కేంద్రంలో ఉన్న గ్రామ వ్యవసాయ కుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలా చేసుకున్నప్పుడే ప్రభుత్వం అందించే పథకాలు రైతులకు వర్తిస్తాయని ఆయన తెలిపారు. గతంలో ప్రతి ఒక్కరు కూడా ఆధార్ కార్డు ఏ విధంగా తీసుకున్నారో అదే పద్ధతిలో భూమి కలిగిన ప్రతి రైతు కూడా విశిష్ట గుర్తింపు సంఖ్యను లేక యూనిక్ ఐడిని తీసుకోవాలని అలా తీసుకున్నప్పుడే వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన తెలియజేశారు. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రతి రైతు ఏ విధంగా పొందాలంటే ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సేవ కేంద్రాలకు వెళ్లి అక్కడ గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి పొందవచ్చున్నారు . రైతులు ఆ విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందే దానికోసం వారు వారి పేరును, వారి యొక్క గ్రామా పేరును, ఆధార్ కార్డును, పట్టాదార పాసుబుక్కు లేక వన్ బి ని మరియు ఆధార్ కార్డుతో లింక్ అయినా ఫోన్ కూడా తీసుకువెళ్లాలి. ఫోన్ ఎందుకు తీసుకెళ్లాలంటే వారికి ఓటీపీలు వస్తాయి వాటిని ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేస్తేనే వారికి యూనిక్ నెంబరు ఇవ్వబడుతుందని ఆయన తెలియజేశారు. యూనిక్ ఐడిని పొందిన తర్వాత రైతులు వాటిని ఫోన్లో గాని డైరీలో గాని భద్రంగా ఉంచుకోవాలిని, ఒకవేళ అనెంబర్ పోగొట్టుకుంటే మరల రైతు సేవకేంద్రానికి వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులు ను కలిసి తిరిగి పొందవచ్చున్నారు.

# గ్రావెల్ లారీలను అప్పగించిన గ్రామస్తులు.

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి10.



మండలంలోని బంగారంపేట, నందిమాల గ్రామాల నుండి గ్రావెల్ ను లారీలతో అక్రమంగా తరలిస్తుండగా సోమవారం శిరసనంబేడు గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు, గ్రామస్తులు లారీలను అడ్డుకొని అధికారులకు అప్పగించారు. గ్రామానికి చెందిన అధికార పార్టీ నేత గత కొన్ని రోజులగా నందిమాల పరిసర ప్రాంతాల నుండి గ్రావెలును అక్రమంగా నాయుడుపేట పట్టణ పరిధిలో పలు ప్రాంతాల్లో ఉన్న వెంచర్లకు లారీలతో అక్రమంగా తరలిస్తున్నారు. దాంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసాలు, పంట పొలాలు పై దుమ్ము, దూళి భారీగా చేరుకుని స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు గ్రామస్తులతో కలిసి గ్రావెల్ లారీలను అడ్డుకొని మైనింగ్ ఏడి శ్రీనివాసరావుకు సమాచారం అందించారు. మైనింగ్ ఏడి ఆదేశాల మేరకు ఆ శాఖ అధికారులు రామకృష్ణ, రమేష్ గ్రామస్తుల అప్పగించిన మూడు గ్రావెల్ లారీలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10






వరదయ్యపాలెం మండలంలో గతంలో గత ప్రభుత్వం ఇల్లు స్థలాలు, సొంత ఇల్లు అర్హులందరికీ ఇస్తామని... చివరిగా మోసం చేసింది . ఆ తర్వాత కాలంలో కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని.. మరలా హామీ ఇచ్చి దాదాపుగా ఏడు నెలలు గడుస్తుంది... కానీ దీనిపైన ఎటువంటి స్పందన కనిపించట్లేదు? రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం జరిగింది . గతంలో ఇంటి నిర్మాణానికి 1,80,000/- ఇస్తున్నది. పేదవాడు ఇల్లు నిర్మాణానికి 1,80,000 సాలదని కనీసం ఇప్పుడు పెరిగినటువంటి రేట్లు కు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని ఇంటి నిర్మాణానికి భారత కమ్యూనిస్టు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.ఇందులో సిపిఐ మండల సెక్రెటరీ కే తరుణ్ కుమార్ సిపిఐ నాయకులు కృష్ణమూర్తి, చంద్ర, సి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమం

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 10:-





చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కమ్మనపల్లి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం నందు ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు మింగించి సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ ఆరోగ్య విద్య బోధిస్తూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిలిమేద్దాం అని నినాదంతో కొంకి పురుగులు, నులిపురుగులు, బద్దె పురుగులు, గుండ్రని పురుగులు అను4 రకములు కలవు నులిపురుగుల బారిన పడిన యెడల మానసిక, శారీరక ఎదుగుదల తగ్గిపోయి రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడును. నీరసం, ఆయసం కడుపునొప్పి, వాంతులు, ఆకలి తగ్గిపోవుట వంటి లక్షణములు ఉండును నులిపురుగుల నుండి రక్షణ పొందుటకు చేతుల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత, ముఖ్యమని ఆరు బయట మల విసర్జన చేయరాదని కూరగాయలు, ఆకుకూరలు బాగా కడిగి వండుకోవాలి ఆహారంపై మూతలు ఉండాలని తెలిపారు ఆల్బెండజోల్ మాత్ర యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు ప్రిన్సిపాల్ స్వరూప టీచర్లు సి హెచ్ ఓ జోష్ణ ఏఎన్ఎం లక్ష్మి పద్మ ఆశా విజయమ్మ పాల్గొన్నారు.

# 12 న జరిగే పాస్టర్స్ జిల్లా సమావేశమును విజయవంతం చేయాలి

**పాస్టర్స్ ఫెలోషిప్ నియోజక వర్గ అధ్యక్షులు శామ్యూల్ గుండు**

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 10




సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టీజేఏ ప్రెస్ క్లబ్ నందు సోమవారం నిర్వహించిన పాస్టర్ల సమావేశములో పాస్టర్స్ ఫెలోషిప్ నియోజక వర్గ అధ్యక్షులు శామ్యూల్ గుండు వర్కింగ్ ప్రెసిడెంట్ యెహోషాపాతు,సైదా నాయక్, నందిపాటి శ్రీను లతో కలిసి మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 12 న సూర్యాపేట జిల్లా పాస్టర్స్ యొక్క ఆత్మీయ సమావేశం హుజూర్ నగర్ పట్టణంలోని సీయోను షాలెం ప్రార్థన మందిరం నందు నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా పరిదిలోని 4 నియోజక వర్గాల నుండి ఆత్మీయ దైవజనులు పాల్గొనుచున్నందునఇట్టి కార్యక్రమమునకు నియోజక వర్గంలోని దైవసేవకులు అందరూ పాలుపొంది క్రైస్తవ సమస్యలపై అందరూ గలమెత్త వలసిన సమయం ఆసన్నమైనది కావున హుజూర్ నగర్ నియోజక వర్గంలోని ఏడు మండలాల నుండి పెద్ద సంఖ్యలో పాలూపొంది కార్యక్రమమును విజయవంతం చేయగలరని పాస్టర్స్ ఫెలోషిప్ నియోజక వర్గ అధ్యక్షులు శామ్యూల్ గుండు పిలుపు నిచ్చారు.

# 'వరి ధాన్యానికి మద్దతు' ధర ప్రకటించాలి



రైతు సంఘం వ్యాకాససిఐటియు డిమాండ్

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 10

వరి ధాన్యానికి తగిన మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు పటిష్టం చేయాలని రైతు సంఘం వ్యాకాస సిఐటియు నేతల సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుసోమవారం మండల కేంద్రం వద్ద ఆందోళన నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందజేశారు ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం మద్దతు ధర పుట్టి రూ 19 7 2 0 రైతులకు ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సుమారు వ్యవసాయానికి క్వింటాల్ ధాన్యానికి సుమారు 3000 అవుతుందని మద్దతు ధర కన్నా మిల్లర్లు దళారులు కుమ్మక్కై రూ 4 వేలు రూ 5000 తగ్గించి రైతాంగాన్ని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. మండలంలోని మహాలక్ష్మి పురం సాలిపేట నరుకూరు తోటపల్లి గూడూరులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు తాసిల్దార్ కు వ్యవసాయ అధికారి కి విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో 22న జిల్లా కలెక్టర్ ఎదుట భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నట్లు నేతలు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా రైతు సంఘం కార్యదర్శి వేగూరు శంకరయ్యకమిటీ సభ్యులు బండి శౌరి మోచేర్ల రాధ య్య ఉండ్రాళ్ళ సీనయ్య ఏ గోపి శివ ప్రభావతమ్మ చిన్నబ్బయ్య వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు సత్వర న్యాయం అందించడమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

## ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కార్యక్రమంకు 69 ఫిర్యాదులు

స్వర్ణసాగరం, ఒంగోలు

ప్రజా ఫిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు వారి ఫిర్యాదుల గురించి జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త అత్తారింటి వేధింపులు, చీటింగ్ జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి.



**ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని**

ఆన్లైన్లో ఒక యాప్ ద్వారా 30 శాతం ఆదాయం ఆశ చూపక ఒంగోలు, బాలాజీ నగరం చెందిన ఒక వ్యక్తి సదరు యాప్ ద్వారా వారు ఇచ్చిన యూపీఐ అకౌంట్లో ద్వారా విడతల వారీగా రూ.11,80,000 కొట్టించుకోని మరలా కొంత డబ్బులు జమ చేస్తే మొత్తం డబ్బులు తిరిగి చెల్లిస్తామని సైబర్ యాప్ ద్వారా మోసం చేశాడని ఓ బాధితుడు ఫిర్యాదు. చీటి పాట పేరుతో తన వద్ద నుండి కురిచేడుకు చెందిన ఒక వ్యక్తి నెలకు రెండు చీటి పాటలకు 40 వేల రూపాయలు చొప్పున డబ్బులు కట్టించుకొని, చీటి పాట చివర్లో డబ్బులు అడుగుతుంటే ఇవ్వటం లేదని కురిచేడు గ్రామము మండలం చెందిన ఒక వ్యక్తి పిర్యాదు. తక్కువ మొత్తంలో పెట్టుబడులు ఎక్కువ మొత్తంలో ఆదాయాలపేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, టెలిగ్రామ్ ఛానెల్‌లు మరియు కంపెనీ బ్రాండ్‌ను అనుకరించి వెబ్ సైట్‌లను రూపొందించి ఉంటాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సురేష్ బాబు, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఎస్సీ ఎస్టీ సెల్ సిఐ సుబ్బారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# మిరప, బత్తాయి పంట పరిరక్షణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 10.

సి యస్ పురం మండలం పెదగోగులపల్లి గ్రామంలో ఈరోజు సోమవారం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మిరప బత్తాయి పంటల పరిరక్షణకు సస్య రక్షణ చర్యల మీద రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మిరప బత్తాయి పంటలలో సస్య రక్షణ చర్యల గురించి రైతులకు అవగాహనా కల్పించుటకు డాక్టర్ పి.రామాంజనేయులు పామూరు ఉద్యాన శాఖధికారి కుసుమ, కనిగిరి ఉద్యానశాఖధికారిపాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి రామాంజనేయులు మాట్లాడుతూ బత్తాయి మిరపలో వచ్చే పురుగులు మరియు తెగుళ్ళు వాటి నివారణ చర్యలకు గురించి మాట్లాడారు. మిరపలో ఎక్కువగా తామర పురుగు మరియు నల్లి ఆశించడం వల్ల తామరపురుగు వాళ్ళ ఆకుల అంచుల వెంబడి పైకి ముడుచుకుపోతాయాన్నారు. ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఆకులు ఎర్రగా మారడం, చెట్టు పెరుగుదల తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయాన్నారు వాటి నివారణకు ఎసిటామాప్రిడ్ 0.2 గ్రాములు మరియు ఫిప్రోనిల్ 2 మి. లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలన్నారు అలాగే నల్లి నివారణకు స్పైరోమేసిఫిన్ 1 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలన్నారు. అలాగే బత్తాయిలో ఎక్కువగా వచ్చే ఆకుముడత, తెల్లపోలుసు మరియు నల్లి పురుగుల గురించి వివరించారు. ఆకుముడత ఆశించిన ఆకు పై తెల్లటి పొరలు వంకర తినకరాగ ఏర్పడి, గజ్జి తెగులు ఆశించి ఆకులు రాలిపోతాయాన్నారు. దీని నివారణకు వేపానూనె 10000 పి పి యం 5 మి లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలన్నారు, ఉధృతి కొనసాగినప్పుడు ప్రొఫెనోఫాస్ 2 మి. లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీచెయ్యాలన్నారు, తెల్లపోలుసు పురుగులు బత్తాయి చెట్ల కాండం పై వేల సంఖ్యలో ఆశించి సున్నం పూసినట్లుగ కనబడుతాయి. వీటి నివారణకు కండాన్ని, కొమ్మలను గోనాపట్టతో రుద్ది, డైమిథోయేట్ 2 మి. లీ లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి. లీ నీటికి కలిపి కాండం, కొమ్మలిపి పిచికారి చెయ్యాలన్నారు. అలాగే మంగు నివారణకు 3 గ్రా నీటిలో కరిగే గంధకం లేదా స్పైరోమేసిఫిన్ 0.8 మి. లీ గోళీకాయ దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండొవసారి పిచికారీ చెయ్యాలన్నారు. మిరప బత్తాయి వచ్చే తెగుళ్ల గురించి మాట్లాడుతూ వాటి సస్యారక్షణ చర్యలగురించి వివరించారు.మిరపలో ఎక్కువగా కొమ్మ ఎండు కాయ కుళ్ళు తెగులు గురించి వివరించారు. ఈ తెగులు చెట్టు చుట్టూ యొక్క ప్రతి భాగాన్ని వ్యాపించి చెట్టు పై కొమ్మల నుండి కిందకి ఎండిపోయేలా చేస్తుందన్నారు. కాయలపై మచ్చళ్ళు ఏర్పాడతాయాన్నారు. దీని నివారణకు టేబుకోనాజోల్ 1 మి. లీ. లేదా అజోక్సీస్ట్రోబిన్ 1 మి. లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలన్నారు. వైరస్ తెగులు సోకినా మొక్కల ఆకులు మడతపడి, పసుపు రంగులోకి మారి మొక్కలు గిదశాబరుతాయి. ఈ తెగులు తెల్లదోమ ద్వారా వ్యాపిస్తుందన్నారు. వీటి నివారణకు పంట మార్పిడి పద్ధతిని పాటించాలన్నారు. పురుగు ఉధృతి తగ్గించడానికి జొన్న లేదా మొక్క జొన్న పంటలను 2 నుండి 3 వరుసలు పొలం చుట్టూ వేసుకోవాలన్నారు, పసుపు మరియు నీలం రంగు జిగురు అట్టలను ఎకరాకు 10 చొప్పున ఏర్పార్చుకోవాలన్నారు. అలాగే ఎసిటామాప్రిడ్ 0.2 గ్రా మరియు స్పైరోమేసిఫిన్ 1 మి. లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చెయ్యాలన్నారు. అలాగే బత్తాయిలొ వచ్చే తెగుళ్ల గురించి మనం వివరించారు.గజ్జితెగుల నివారణకు గజ్జిని తట్టుకునే బాలాజీ రకాన్ని నాటుకోవాలన్నారు. తెగులు సోకినా కొమ్మలను కత్తిరించి స్ట్రెప్టోసైక్లిన్ 1గ్రా బ్లైటాక్స్ 30 గ్రా 10 లీటర్ల నీరు వంతున కలిపి 20 రోజుల వ్యవడిలో పిచికారి చెయ్యాలన్నారు. అలాగే వేరుకుళ్ళు నివారణకు 1 శాతం బోర్డ మిశ్రమం లేదా మంకోజీబ్ లేదా క్యాబేండజిమ్ 1 గ్రా లీటర్ నీటిలో కలిపి చెట్లమోదల్లో పోయాలన్నారు. వారం పది రోజుల తరువాత పశువుల ఎరువులో చేసిన ట్రైకోడెర్మాను 10 కిలోలు ప్రతి చెట్టుకు వేసుకోవడం వల్ల వేరుకుల్లానుండి చెట్లను కాపాడుకోవచన్నారు. అలాగే చెట్ల కాండమునకు బోర్డపేస్ట్ ను పూయాలన్నారు, ఆలా పూయడం ద్వారా బంక కారు కాండం పగుళ్ళను నివారించవచన్నారు. ఇలా మిరప బత్తాయి పంట లో సస్యరక్షణ చెయ్యడం వాళ్ళ పంటను కాపాడుకోవచన్నారు. ఉధ్యానశాఖధికారి కుసుమ మాట్లాడుతూ వ్యక్తిగత నీటిగుంటలకు ఎస్సీ కేటగిరీ వాళ్లకు టైవాన్ స్ప్రేయర్లు, చిన్న ట్రాక్టర్లు పవర్ టిల్లర్లు 50 శాతం రేయితీ అప్లై చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉద్యాన సహాయకులు వెంకటేష్, అఖిల్, పర్వీన్ రైతులు పాల్గొన్నారు.



# కె హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఆల్బెండ జోల్" మాత్రల పంపిణీ



ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 10:

ధర్మవరం పట్టణంలోని కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. గోపాల్ నాయక్ అధ్వర్యంలో, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్.చిట్టెమ్మ అధ్యక్షతన "ఆల్బెండ జోల్" మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. డా. ఎస్. చిట్టెమ్మ మాట్లాడుతు జాతీయ నులి పురుగుల నివారణను మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్యవంతమైన 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ నెల 10-02-2025 నుండి 17-02-2025 వరకు వారోత్సవాలు ఎంతో శ్రద్ధతో నిర్వహిస్తున్నారు. అందరు సక్రమంగా సద్వినియోగి%శీ%చుకొని ప్రతి ఒక్కరు ఈ మాత్రలు ను వాడాలని, తమకుటుంబ సభ్యులను అందజేయాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డా. ఎఎస్ షమీవుల్లా, డాక్టర్ ఎస్. పావని,డా. బి. త్రివేణి, ఎ.కిరణ్ కుమార్, యం. భువనేశ్వరి, యం. పుష్పావతి, యం సరస్వతి, బి. ఆనంద్, మీనా ధనుంజయులు తదితర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నట్లుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. చిట్టెమ్మ తెలిపారు.

# ఘనంగా జరిగిన నేషనల్ డి వార్మింగ్ డే

## దర్శనమల మెడికల్ ఆఫీసర్లు పుష్పలత, దిలీప్ కుమార్

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 10:



ధర్మవరం మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కునుతూరు, గొట్లూరు నైరా పాఠశాలను, బత్తలపల్లి మండలంలోని ఎంజే పి బి సి స్కూలులో ధర్మవరం డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సెల్వియా సల్మాన్ నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పుష్పలత, దిలీప్ కుమార్ ను తెలిపారు. అదేవిధంగా విద్యార్థులలో నులిపురుగులు ఎలా వస్తాయి? రాకుండా ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలి? అన్న విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, జై తుంబి, హెల్త్ అసిస్టెంట్లు ఆంజనేయులు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత రైతులకు పరిహారం చెక్కులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ చేతన్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10

వన్యప్రాణుల దాడులలో పశువులు మృతి చెందగా పరిహారం కింద గుడిబండ మండలం మద్దన కుంట గ్రామంలో తిమ్మప్ప కు చెందిన బర్రె దూడను చిరుత చంపి వేయగా రూపాయలు 10000, గునే మోరుబాగల్ గ్రామంలో రంగనాథ్ కు చెందిన పెద్ద మేకలను చంపగా రూపాయలు 12000 , కళ్ళుమర్రి గ్రామంలో నారాయణ కు చెందిన మేకను చంపగా రూపాయలు 6000 నష్టం జరగగా అటవీశాఖ ద్వారా మంజూరైన పరిహారం చెక్కును సోమవారం జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, డి ఎఫ్ ఓ టి చక్రపాణి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పరిహారం చెక్కులను బాధిత రైతులకు అందించారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ రేంజ్ ఆఫీసర్ ఈజే శ్రీనివాసులు రెడ్డి మడకశిర ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి కుళ్లాయప్ప పాల్గొన్నారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# బారాయిమామ్ అకాలమరణం బాధాకరం

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 10:

కనిగిరి టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ జిలాని తండ్రి బారాయిమామ్ అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. బారాయి మామ్ సోమవారం అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుమారుడు జిలాని తో ఫోన్లో మాట్లాడి సంతాపం తెలియజేశారు. టీడీపీ లో తన వెన్నంటే ఉండి పార్టీ బలోపేతానికి పాటుపడ్డారని కొనియాడారు. బారాయిమాం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్యార్థిస్తున్నట్లు తెలిపారు.

# పామూరులో బిజెపి కార్యకర్తల సమావేశం



## మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## ముఖ్యఅతిథిగా కొండిశెట్టి వెంకట రమణయ్య

పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 10.

పామూరు పట్టణంలోని బిజెపి స్థానిక కార్యాలయంలో పామూరు మండల బిజెపి కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి శ్రీను అధ్యక్షతన నూతన మండల పదాధికారులు మరియు కార్యవర్గ ఎన్నికల సమావేశమునకు ముఖ్యఅతిథిగా కనిగిరి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య పాల్గొని నూతన మండల పదాధికారులు, కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రధానకార్యదర్శి సింగరాజు శివకృష్ణ, ఉపాధ్యక్షులుగా సామల శ్రీనివాసులురెడ్డి, బొంతల హజరత్, కొత్తూరు వెంకట హరి గోపాల్, గంగనపల్లి శ్రీహరి కార్యదర్శులుగా పాడే అరవింద్, బరోత్ గణేషు, బొంతల సునీత, చల్లగండ్ల గోకుల్, కార్యవర్గ సభ్యులుగా కొండిశెట్టి వెంకట మణికంఠ దీన్ దయాల్, చింతలపూడి మల్లికార్జున, ఉప్పు మహేంద్ర, నల్లబోతుల పవన్ కుమార్, కోట సురేష్, అద్దంకి ఫణి, నీరు కట్టు రవి, బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా పఠాన్ అంజాద్, ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా కోనేటి సతీష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా ద్రోణాదుల వెంకట చరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొండిశెట్టి వెంకట రమణయ్య మాట్లాడుతూ ఈరోజు నియమించిన మండల పదాధికారులు కార్యవర్గ సభ్యులు అందరూ సమిష్టిగా మండలంలో గ్రామ గ్రామాన బీజేపీ పార్టీని ముందుకు తీసుకెళ్లి ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మన రాష్ట్రానికి ఇస్తున్న సంక్షేమం పథకాల ద్వారా అనేక నిధులు రాష్ట్ర అభివృద్ధి కోసం మన మోడీ ప్రభుత్వం పోలవరం, విశాఖ, స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, గ్రామీణ రహదారులకు నిధులు, వివిధ రూపాల్లో కేంద్రం అందిస్తున్న సహాయం కార్యక్రమాలను నాయకులుగా ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేయుటకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొప్పరపు వెంకట సుబ్బారావు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు జాజం చిన్న సుబ్బయ్య, పెరమణ విజయ కుమార చారి, బొప్పూరి రాజేష్ ఆర్ ఆంజనేయులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ స్వామి దేవస్థానం ఆదాయం రూ. 2,22,713



సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 10:

సి యస్ పురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి దేవస్థానమునకు ఆదివారం రోజు 2,22,713 రూపాయలు వచ్చినట్లు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ తెలిపారు టిక్కెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ, 54,980 లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ. 22,480, మహాప్రాకారమునకు విరాళముల ద్వారా ఆదాయం రూ. 5,116, అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ. 1,21,089, పంచామృత అభిషేకం విరాళముల ద్వారా ఆదాయము రూ.19,048, అన్నదానమునకు దాత సిఎస్పురం మండలం చింతపూడి వాస్తవ్యులు శ్రీ ముప్పాళ్ల నరసింహ రాజు, శ్రీమతి జయసుధ 10,116 రూపాయలు అందజేసినట్లు తెలిపారు.

# ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 10:**

ధర్మవరం పట్టణం రాంనగర్ కు చెందిన కీ శే పూజారి రామాంజనేయులు 64 సం ఫిబ్రవరి 10, 2025 గుండెపోటు తో మరణించగా విశ్వదీప సేవా సంఘం వారు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించి వారి కుటుంబ సభ్యుల సహకారంతో విశ్వ దీప సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి వై కుళ్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ టెక్నీషియన్ జి.రాఘవేంద్ర, రఘువీర్ నేత్రాలను సేకరించడం జరిగింది నేత్రదానానికి సహకరించిన కుమారుడు పూజారి జగదీష్ కోడలు నటరాశ్రీ కుమార్తెలు పామశేట్టి శారదా, బీరే రాణి అల్లుళ్ళు ప్రసాద్, చంద్రమౌళికి విశ్వదీప సేవా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి ప్రెసిడెంట్ గాజుల సురేష్ కార్యదర్శి టి సి శేఖర్ రెడ్డి, వి సుబ్రమాణ్యం, కేశవరెడ్డి, రఘు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ శంకర్ లింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎలెరాంపురం మఠం శ్రీ శ్రీ హనుమంత నాద స్వామీజీ



**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10**

ఈరోజు మడకశిర మండలం హరే సముద్రం పంచాయతీ క్యాంపురం గ్రామంలో కుంచిటిగ కులస్తులు యరడుకేరే గోత్రం అన్నదమ్ముల విలవేల్పు దేవుడు శ్రీ శంకర్ లింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎలె రాంపురం మఠం శ్రీ శ్రీ హనుమంత నాద స్వామీజీ మరియు కుంచిటిగ సంఘం అధ్యక్షులు రొల్ల జడ్పిటిసి బి అనంతరాజు. వీరికి ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజార్చనలు ఘనంగా నిర్వహించారు మరియు ఆలయ కమిటీ పెద్దలు పూలమాలలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరే సముద్రం పంచాయతీ సర్పంచ్ కరియన్న, రొల్ల కన్వీనర్ నరసింహారెడ్డి, కాంతరాజు గౌడనహళ్లి మాళే గౌడ్, పుట్ట రంగప్ప, నటరాజ్ నాగరాజ్, పిఎన్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరించిన ఎస్ ఈ కట్టా వెంకటేశ్వర్లు



**ఒంగోలు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 10:**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీని ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ప్రకాశం జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు ని సన్మానించి అసోసియేషన్ దయనందిని క్యాలెండరును బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాడ్లాతూ ప్రభుత్వ పథకాలైన పి.యుం సూర్య గర్, పి.యుం కుసుమ్ మీద ప్రజలకు పూర్తి స్థాయి అవగాహనా వచ్చే విధంగా కృషి చెయ్యాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ కె. అంజిరెడ్డి, బ్రాంచ్ ట్రెజరర్ కె.వి. పాండు రంగారావు, ఎస్టాబ్లిష్మెంట్ సెక్రటరీ యుమ్. దామోదర్, పి. శ్రీనివాసులు, జి. వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.'

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి





**గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10**

గుడిబండ మండలం మోరుబాగల్ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గోవిందప్ప గృహప్రవేశం కార్యక్రమం వారి బంధువుల సమక్షంలో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోని గోవిందప్ప దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి. మా ఆహ్వానం మన్నించి ఈ శుభ కార్యక్రమానికి హాజరైన తిప్పేస్వామిని కుటుంబ సభ్యులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ మూర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సిసిగిరి మంజునాథ్, సన్నింగప్ప, మాజీ ఎంపీటీసీ మంజమ్మ రాజన్న, డీలర్ పురుషోత్తం, జగదీష్, రంగనాథప్ప, తిమ్మాలాపురం జయన్న, టీచర్ రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఉప్పర దినేష్ కుమార్, నాగరాజు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, సాగుభూమి మంజూరు చేయాలి

## మండల ఉప తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి10.**



అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, సాగుభూమి మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సి యస్ పురం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో అర్జీదారులతో కలిసి మండల ఉప తహశీల్దార్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఎస్ పురం మండల సిపిఐ ప్రధాన కార్యదర్శి యస్.కె.వై. పెద్ద మస్తాన్ మాట్లాడుతూ ఇంటి స్థలం లేక చిన్నపాటి ఇంట్లో నివాసం ఏర్పాటు చేసుకొని గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ స్థలాల్లో నివాసము ఉంటున్న అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని అలాగే భూమిలేని నిరుపేదలు ప్రభుత్వ భూమిలో సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ భూములో సాగు చేస్తున్న రైతులందరికి పట్టాలు మంజూరు చేయాలని, సి యస్ పురం మండలంలోని పలు పంచాయితీలలో అర్హులైన పేద కుటుంబాలు సంతకాలతో కూడిన వినతి పత్రంను సి యస్ పురం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉప తహసిల్దార్ పి వెంకట్ శ్వర్లుకు అందజేశామని తెలిపారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మన ప్రియతమ నాయకులు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నివాస స్థలాలు పట్టాలు ఇస్తామని చెప్పారని అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల కోడ్ అమలు కావడంతో ఇవ్వలేకపోయారని తరవాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూరి ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న అర్హులైన పేదలకు ప్రభుత్వము ద్వారా కాలనీలు మంజూరు కావడం లేదని అప్పటి నుండి ఇప్పటికి అనేక కుటుంబాలలో పిల్లలకు పెళ్లిళ్లు చేసి ఆర్థిక స్తోమత లేక చిన్నపాటి ఇంట్లోనే ఏరుపడి జీవనము కొనసాగిస్తూ నివాస స్థలాలు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. మన ప్రియతమ నాయకులు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవ తీసుకుని అర్హులను గుర్తించి జిల్లా అధికారులకు మండల అధికారులకు తెలియజేసి ప్రభుత్వం ప్రకటించిన తొలి జాబితాలో నివేశ స్థలాలు లేని పేదలను గుర్తించి ఇంటి స్థలాల పట్టాలు ఇప్పించి కాలనీలు మంజూరు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వ భూములు సాగులో ఉన్న రైతులందరికి పట్టాదారు పాసు పుస్తకంలు ఇప్పించాలని ఈ సందర్భంగా తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జాయింటు కార్యదర్శి గువ్వల నరసింహ, బి వెంకటేశ్వర్లు, యస్ రమేష్,యన్ నారయణ,యన్ రాజయ్య, బి వెంకటేశ్వర్లు, కె. రవేలమ్మ, ఇ మాధవ, కె రమేష్, ఇ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడి హుండీ దొంగతన కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్





**ఒక బైకు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం**

**దొంగిలించిన సొత్తు రూ,1,70,712 నగదు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి. హేమంత్ కుమార్**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 10:**

ధర్మవరం, ఈనెల మూడవ తేదీ రాత్రి రామగిరి మండలం, నసనకోట గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు హుండీ దొంగతనం జరిపారు. ఈ సంఘటన లో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేస్తూ, వారి నుండి ఒక మోటార్ సైకిల్, మూడు సెల్ ఫోన్లు 1,70,712 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ వెల్లడించారు. అనంతరం వారు కార్యాలయంలో విలేకరుల సిఐ శ్రీధర్ తో కలిసి డి.ఎస్.పి ఈ కేసు వివరాలను మీడియాకు తెలిపారు. ఈనెల నాలుగవ తేదీ ఆలయ ఈవో ద్వారా ఫిర్యాదు తీసుకోవడం జరిగిందన్నారు. ఎస్సై సుధాకర్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని, విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు అని తెలిపారు. ధర్మవరం డీఎస్పీ పర్యవేక్షణలో రామగిరి సీఐ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తు ప్రక్రియన- ఫింగర్‌ప్రింటింగ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో కేసును పరిశీలించడం జరిగిందన్నారు. సీసీటీవీ ఫుటేజ్ సేకరించి, సాంకేతిక ఆధారాలను విశ్లేషించడం జరిగిందన్నారు. ఫోరెన్సిక్ ఇంటెలిజెన్స్ కు సమాచారం సేకరించారు అని తెలిపారు. ఈ దొంగతనం కేసు పై ప్రత్యేక దర్యాప్తు చేపట్టి పోలీసులు నిందితులను కర్ణాటక సరిహద్దు వద్ద ఉన్న సమాచారాన్ని అందుకున్న పోలీసులు ఎం.సి. పల్లి క్రాస్ వద్ద ముగ్గురు దొంగలను అరెస్టు చేయడంతో పాటు వారు దొంగలించిన సొత్తును స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. ఇందులో వివిధ నాణ్యాలు ను మొత్తం రూ.1,70,712తో పాటు వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇంఇందులో- ఒక నాగభరణం మూడు స్వామివారి తొడుగులు (దాదాపు 30,000/- విలువ), అరుదైనఒక క్వార్టర్ డాలర్ నాణెం, ఒక కువైట్ నాణెం, ఒక అన్నా నాణెం ఒక 2 అన్నా నాణెం,ఒక చిన్న బంగారు ముక్కుపుడక స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రామగిరి పోలీస్ బృందం వేగంగా, సమర్థంగా వ్యవహరించడం వల్ల ఈ కేసు విజయవంతంగా ఛేదించబడింది అని తెలిపారు. నిందితులను న్యాయస్థానానికి హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది అని అన్నారు. ఈ చోరీ కేసును చాకచక్యగా టెక్నాలజీ సాంకేతికపరంగా నిందితుల ఆచూకీ కనుగొని, అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించిన రామగిరి సీఐ శ్రీధర్, ఎస్సై సుధాకర్ యాదవ్, సిబ్బంది సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, సాగర్ బాబు, హర్షవర్ధన్ రాజు, దామోదర్, వెంకటేష్, రాజప్ప, శేఖర్, వేణుగోపాల్ రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందిస్తూ రివార్డులు ప్రకటించారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సకల రాజా ఎంపిక



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 10:**

శ్రీ సత్య సాయి జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ధర్మవరం పట్టణానికి చెందిన సకల రాజాను ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగిందని సకల రాజా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా శ్రీకాకుళం లో(ఈనెల 7,8,9 తేదీలలో) జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల కార్యక్రమంలో పలు కమిటీలను ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా సకల రాజా అను నన్ను ఎంపిక చేసినట్లు తెలిపారు. నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలో ఉన్నటువంటి 26 జిల్లాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు జిల్లా నాయకులు పాల్గొనడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు, పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న.. డి.ఎస్.పి నరసింహమూర్తి



**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి**

జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ నరసింహమూర్తి సూచనలతో శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న ఉమెన్స్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో సోమవారం విద్యార్థులకు, పట్టణ ప్రజలకు టూ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నిషేధంపై డి.ఎస్.పి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి, సిఐ మాట్లాడుతూ అపరిచితుల నుంచి వచ్చే లింకులు పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, వాటిని పొరపాటున ఓపెన్ చేసిన ఖాతాలోకి డబ్బులు మాయం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సి వెంకటేశ్వర్లు, వారి సిబ్బంది, పట్టణ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యను ప్రజా ఫిర్యాదుల వేదికలో పరిష్కారమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.



**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10**

మడకశిర పట్టణం మండల కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ ) కార్యక్రమంలో పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు, మరియు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. మడకశిర మండల కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతన్ , సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు పెనుగొండ ఆర్డిఓ అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యల గురించి ప్రజలు అర్జీల ద్వారా అధికారులకు తమ సమస్యల గురించి విన్నవించడం జరిగింది. కలెక్టర్ , సబ్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ప్రజలచే స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు మరియు లబ్ధిదారులు సమస్య సమన్వయం చేసుకొని పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ గృహాలు, వృద్ధాప్య పెన్షన్, వన్ బి, అడంగల్, పట్టాదారు పాసుపుస్తకం, విద్యుత్ సమస్య, గురించి అధికారులకు అర్జీలు ఇవ్వడం జరిగింది. జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతంలో ఉన్నటువంటి మడకశిర నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలు మడకశిరలో గ్రీవెన్స్ ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ కి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జడ్పిటిసి, సభ్యులు, అన్ని మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు, నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.





**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి10**

మండలంలోని హేమావతి గ్రామంలో సోమవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి గజమాలతో స్వాగతం పలికి సత్కరించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి స్థానికంగా ఉన్న ఓ రైతు నిర్మించిన గోకుల షెడ్డును ప్రారంభించారు. అనంతరం ప్రతి ఇంటికి కొళాయి కార్యక్రమంలో భాగంగా తాగునీటి కొళాయిని ప్రారంభించడం జరిగింది. స్థానికంగా ఉన్న కెంకెర రోడ్డులో శ్రీ వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి వాల్మీకులు ఇచ్చిన వినతిపత్రాన్ని స్వీకరించారు. అందులో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని స్థానిక వాల్మీకి నాయకులు శ్రీనివాస్ తదితరులు కోరారు. స్థానికంగా 15 లక్షలతో నిర్మితమైన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. శివరాత్రి పర్వదినాన జరిగే ఎంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గురించి స్థానిక అతిధి భవనంలో దేవాలయ కమిటీ సభ్యులతో చర్చించడం జరిగింది. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవకతవకలు లేకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని కమిటీ సభ్యులకు సూచించారు. సంబంధిత శాఖ అధికారులు కూడా బ్రహ్మోత్సవాలు ముగిసే అంతవరకు నిరంతర పర్యవేక్షణ లో ఉండాలని సూచించారు. సిద్దేశ్వర స్వామి సన్నిధిలో ఉన్న చోళ రాజుల కాలం నాటి కళ్యాణి బావిని శుభ్రపరచాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు. గత నెల రోజుల క్రితమే శుభ్రపరచాలని ఆదేశించిన స్థానిక నాయకులు కాంట్రాక్ట్ కోసం పోటీపడి పనులు చేయలేదని ఇలాంటి దేవ కార్యాల పనులు చేయకపోతే మరి ఏ ఇతర పనులకు గాని నా వద్దకు రాకూడదని స్థానిక నాయకులకు హెచ్చరించారు.హేమావతి పంచాయతీని దత్తత తీసుకున్నట్లు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమావతి పంచాయతీ సర్పంచ్ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ జగన్నాథ్, గురుమార్ నల్లి రామచంద్రప్ప, మండల తెదేపా కన్వీనర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకోండి

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక**

**గుంతపల్లి ఘటనను రాజకీయం చేసి మాపై నెట్టుతారా..?**

**మా దృష్టి అభివృద్ధి వైపు ఉంది.. మీపై వచ్చేలా చేసుకోవద్దు**

**మీ ఆధిపత్య పోరులోకి మా కుటుంబాన్ని ఎందుకు తీసుకొస్తారు**

**వ్యవస్థల్ని నిర్వీర్యం చేయడం, వాడుకోవడం గురించి మీరు చెబుతారా**



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 10:**

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను రాజకీయం చేస్తూ.. మా కుటుంబంపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనలో రెండు వైపుల వారికి గాయాలయ్యాయని దానిని మేము వైసీపీ చేసిన దాడిగా చెప్పలేదన్నారు. గతం నుంచి వారి మధ్య మనస్పర్థలు, వ్యక్తిగత కారణాలతో గొడవ పడితే తెలుగుదేశం పార్టీకి, పరిటాల కుటుంబానికి ఆపాదిస్తారా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని దాడులు చేశారో ఎంత మంది మీద అక్రమ కేసులు పెట్టించారో లెక్కే లేదన్నారు. పైగా పోలీసుల గురించి, పోలీస్ వ్యవస్థ గురించి ప్రకాష్ రెడ్డి మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. పోలీస్ వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థల్ని నాశనం చేయడంతో పాటు వాటిని మీ స్వార్థం కోసం వాడుకున్న సంగతి మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ ఇప్పుడు నిద్రలేచి కబడ్దార్ అంటూ అరుస్తున్నారని సునీత ఫైర్ అయ్యారు. గతంలో మీరు చేసిన వాటి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బాగుంటుందన్నారు. సభ్యత, సంస్కారం ఉంది కాబట్టి చెప్పడం లేదన్నారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని అరాచకాలు, దౌర్జన్యాలు చేసినా వాటిని పట్టించుకోకుండా తాము నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రమే దృష్టి పెట్టామన్నారు. అదే మీరు చేసిన వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆలోచన వచ్చినా లేదా మీరన్నట్టు రాజకీయంగా చూడాల్సి వస్తే ఆ కథ వేరేలా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం ఓ వైపు ప్రకాష్ రెడ్డి, ఇంకో వైపు గోరంట్ల మాధవ్ ప్రాకులాడుతున్నారని వారిలో వారికే పొసగక అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న సంఘటనలు జరిగితే దానికి రాజకీయాల్ని ఆపాదించుకుంటూ అమాయక కార్యకర్తల్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న గొడవలు జరిగినా వాటిపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు .

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు.



**స్వర్ణసారం- శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, తొట్టంబేడు మండల రెవెన్యూ అధికారి కార్యాల యంలో జరిగే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రావు, ఎంపిడిఓ సురేంద్రనాథ్ , వీఆర్వోలు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు పాల్గొని, ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులలో పేరు మార్పులు, మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రాలు, విద్యాశాఖ ఐటీ శాఖ మాత్యులు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సర్టిఫికెట్లు తీసుకోవచ్చని ఆదేశించడం జరిగింది. కానీ గ్రామీణ ప్రాంతాల్లోని కొంతమంది పేదలు మధ్యతరగతి ప్రజలకు అవగాహన లేనందున కొద్ది రోజులపాటు ఈ కార్యక్రమాలను సచివాలయం ద్వారా అందించాలని కోరారు. అంతేకాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసి కార్పొరేషన్ లోన్లకు కూడా ఫిబ్రవరి 12 వరకు సమయం ఉన్నందున వారికి కూడా అధికారులు సహకరించాలని కోరారు. గ్రామీణ రోడ్లు మంజూరైన గ్రామాల్లో కొన్ని చోట్ల అడ్డంకులు లేకుండా రెవెన్యూ పోలీసు యంత్రాంగం, మండల పరిషత్ అధికారులు వారికి సహకరించి న్యాయం చేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన కుమ్మరి కులస్తులు

**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**



శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు గ్రామానికి చెందిన కుమ్మరి కులానికి చెందిన వారు శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో తమ సమస్యలను జాయింట్ కలెక్టర్ కి తెలియజేశారు.ఇనగలూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు కుమ్మరి వారు కుండలు తయారు చేసుకొని జీవిస్తున్నారు. వీరికి వేరే జీవనాధారం లేదు. గత 40 సంవత్సరాల నుండి ఇనగలూరు గ్రామ రెవెన్యూ లోని సర్వే నెంబర్ 150/1 %ఽ% 150/2 లోని ప్రభుత్వ భూమిలో బంకమట్టి నిల్వ చేసి ,కుండలు తయారు చేసుకొని బ్రతుకు సాగిస్తున్నారు. గ్రామ రెవెన్యూ అధికారి బంకమట్టి అక్కడ నుండి తొలగించాలని ఆదేశించారు లేనిచో జేసిబి లతో బంక మట్టిని చదును చేస్తామని ఆదేశించారు. అలా చేసినట్లయితే ఈ 50 కుమ్మరి కుటుంబాలు వలస వెళ్ళాల్సిన పరిస్థితి వస్తుంది అని వాపోయారు.

## నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

**తాసిల్దార్ కార్యాలయం ను ముట్టడించిన సిపిఐ నాయకులు**

**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి**






సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం తొట్టంబేడు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినట ువంటి హామీలను నిలబెట్టుకో వాలని డిమాండ్ చేశారు. మేము అధికారంలోకి వస్తే గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. స్థానిక తహసిల్దార్ కి వినతిపత్రం తోపాటు పేదల అర్జీలను ఇవ్వడం జరిగింది ఈ అర్జీలపై సమగ్ర విచారణ జరిపి ప్రతి నిరుపేద కుటుంబానికి మూడు సెంట్లు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ఇల్లు ఉన్నవారికి పట్టాలు ఇవ్వాలని హౌసింగ్ కి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనివాసులు ప్రజానాట్యమండలి జిల్లా నాయకురాలు చారుశీల మండల నాయకులు నరసయ్య మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఇరుగుళం శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా త్రయోదశి పూజలు



**సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 10**

సత్యవేడు మండలం ఇరుగుళం శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో నందీశ్వరునికి ఘనంగా త్రయోదశి పూజలు జరిగింది.సోమవారం త్రయోదశి సందర్భంగా మండల ఎంపీపీ,ఆలయ ధర్మకర్త ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకుడు సోమవారం ఉదయం శ్రీఉమామహేశ్వరస్వామి వారికి వివిధ పుష్పాలతో అలంకరించి అభిషేకాలు నిర్వహిం చారు.అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు నందీశ్వరునికి పాలు,పెరుగు,కొబ్బరి నీళ్లు,గంధం,నువ్వుల నూనె, విభూదితో పాటు సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు జరిగింది.తదనంతరం నందీశ్వరుని వివిధ పుష్పాలతో అల ంకరించిన అనంతరం మంగళ వాయిద్యాల మధ్య మహా హారతి ఇచ్చారు.ఆలయం చుట్టూ ఉత్సవ మూర్తులను ఊరే గించారు.త్రయోదశిని పరిష్కరించుకుని శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయా న్ని భక్తులు అధిక సంఖ్యలో సందర్శించి త్రయోదశి పూజలో పాల్గొన్నారు.భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## అయ్యలూరి వారిపల్లిలో వైభవముగా గణపతి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం





**గణపతి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**

**సి యస్ పురం,స్వర్ణసాగరం, ఫిబ్రవరి 10.**

సి యస్ పురం మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ గణపతి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా గ్రామంలో నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథ స్వామి దేవస్థానం ముఖ ద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయకుని ధ్వజస్తంభ కార్యక్రమంలో పాల్గొని వేదమంత్రాల నడుమ ఆయన ప్రత్యేక పూజలు చేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యాల వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముత్యాల రమణారెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యాల వెంకటసుబ్బారెడ్డి సర్పంచ్ ముత్యాల భారతీ నారాయణరెడ్డి గంగిరెడ్డి రామచంద్రారెడ్డి గంటా శ్రీరాములు రెడ్డి పాలు గుళ్ళ మోహన్ రెడ్డి సమ్మన రమణయ్య జి మోహన్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంక టేశ్వర్లు, నాగిశెట్టి చినమాల కొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, బోయళ్ల నారాయ ణరెడ్డి చెరుకుపల్లి వెంకట రెడ్డి, అయ్యలూరివారిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం ... ఎమ్మెల్యే బొజ్జల



**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి అందించి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి,ఆలయ ఈవో బాపి రెడ్డి ఆహ్వానం పలికారు. ముందుగా వేద పండితులు స్వామివారి శేష వస్త్రాన్ని ముఖ్యమంత్రి కి అందించి ఆశీర్వాదం చేసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ కలిగి ఉండాలని దీవించారు.ఈ సంవత్సరం జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవ వైభవంగా నిర్వహించాలని భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే కు ఆలయ ఈవో కి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రహదారి నియమాలు పాటించాలి






**-శ్రీకాళహస్తి ఆర్టీసి డిపో అసిస్టెంట్ మేనేజర్ చిట్టెమ్మ**

**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి**

రహదారి సూత్రాలు పాటించండి, రక్షిత వ్యవస్థకి సహకరించాలని శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ చిట్టెమ్మ అన్నారు. ఆర్టీసీ భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం ది స్కూల్ నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం, అధిక వేగం, ఓవర్ లోడ్ అనేవి రోడ్డు భద్రతకు ప్రమాద హేతువులని, రహదారి భద్రతా సూత్రాలు పాటించడం ద్వారా సురక్షిత జీవితాన్ని గడపవచ్చు అని అన్నారు. విజేతలైన విద్యార్థులకు కరస్పాండెంట్ జనార్దనరావు జె.పవార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో సూపరింటెండెంట్ మారయ్య, ది స్కూల్ హెడ్మిస్ట్రెసెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమ పెళ్లి.. ఆ ఒక్కటే వెలితిగా ఉంది.. అందుకే సినిమాలకు బ్రేక్ ఇచ్చా!



పద్మప్రియ ఒకప్పుడు మలయాళంలో టాప్ హీరోయిన్. తెలుగులో శీను వాసంతి లక్ష్మి అందరి బంధువయ, పటేల్ సర్ చిత్రాల్లోనూ నటించింది. ఈమె తన చిరకాల మిత్రుడు జాస్మిన్ షాను ప్రేమించి పెళ్లి చేసుకుంది. పెళ్లై రెండు దశాబ్దాలవుతున్నా వీరికి ఇంతవరకు సంతానం లేదు. ఆ ఒక్క ముచ్చట కూడా తీరిపోయుంటే తన జీవితం మరింత సంతోషమయమై ఉండేదంటోంది పద్మప్రియ. తాజాగా ఈమె ఓ ఇంటర్వ్యూలో ఎన్నో ముచ్చట్లను పంచుకుంది. పద్మప్రియ మాట్లాడుతూ.. ఎన్నో సినిమాలు చేయాలనుకున్నాను. కానీ అదే సమయంలో బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే నటిగా నా ప్రయాణం అంత సులువుగా ఏమీ సాగలేదు. ఎన్నో ఛాలెంజింగ్ రోల్స్ చేసినప్పటికీ మంచి అవకాశాలు అంత త్వరగా వచ్చేవి కావు. అందుకే బ్రేక్ తీసుకున్నాను. అంతేకాదు.. ముప్పై దాటిందంటే హీరోయిన్లు కనుమరుగవుతూ ఉంటారు. అందుకే నా అంతట నేనే సైడ్ అయిపోయా! అయినా ఇలాంటి బ్రేక్స్ తీసుకోవడం యాక్టర్స్‌కు అవసరం అని నా అభిప్రాయం. ఇప్పుడైతే నాకు పిల్లలు కావాలనుంది. అమ్మ అని పిలిపించుకోవాలని ఆశగా ఉంది. ఒకప్పుడు పెళ్లే వద్దనుకున్నాను.. కానీ వైవాహిక బంధంలోకి అడుగుపెట్టాను. సినీ ఇండస్ట్రీలోకి రాకూడదనుకున్నాను.. కానీ వచ్చాను. బ్రేక్ తీసుకున్నప్పుడు కూడా మళ్లీ సినిమాలు చేయొద్దనుకున్నాను కానీ చేశాను. అందుకే జీవితం ఎప్పుడు? ఎలా? ఎటువైపు మలుపు తిరుగుతుందో మనం చెప్పలేం అంటోంది పద్మప్రియ. ఈమె అమృతం, కరుత పక్షికల్, మిరుగం, పళస్సి రాజాచ తమాషు, ఒరు తెక్కన్ తల్లు కేస్ వంటి మలయాళ చిత్రాలతో పాటు తంగ మీన్‌కల్, క్రాస్‌రోడ్ వంటి తమిళ సినిమాల్లోనూ యాక్ట్ చేసింది. 2014లో జాస్మిన్ షాను పెళ్లాడింది.



## నవంబర్ నుంచి 'దేవర2' షూటింగ్?

ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్-2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్-2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.

## మెగా అభిమానులకు అల్లు అరవింద్ క్షమాపణలు..

### చరణ్‌ను తక్కువ చేసి..!



ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మెగా అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. రామ్‌చరణ్ ను చులకన చేసి మాట్లాడలేదని, తన మాటల్ని తప్పుగా అర్థం చేసుకుని ట్రోల్ చేస్తున్నారని వాపోయాడు. సోమవారం జరిగిన తండేల్ ఈవెంట్‌లో అల్లు అరవింద్ మాట్లాడుతూ.. ఈ మధ్య తండేల్ సినిమా ప్రమోషన్స్‌లో నేను రామ్‌చరణ్ స్థాయి తగ్గించానని ట్రోల్ చేశారు. కానీ నేను దిల్ రాజుగారి పరిస్థితి గురించి మాత్రమే మాట్లాడాను. దిల్ రాజు ఒక్క వారం రోజుల్లోనే కష్టాలు, నష్టాలు, ఇన్‌కమ్ ట్యాక్సులు అన్నీ అనుభవించారన్నాను. ఇది ఉద్దేశపూర్వకంగా అనలేదు. అయినా దానికి కొందరు మెగా అభిమానులు ఫీలైపోయి నన్ను ట్రోల్ చేశారు. చరణ్ నాకున్న ఏకైక మేనల్లుడు. తను నాకు కొడుకులాంటోడు. నేను చరణ్‌కు ఏకైక మేనమామను. ఉద్దేశపూర్వకంగా నేను ఏదీ అనలేదు. మీ మనోభావాలు దెబ్బతినుంటే క్షమించండి. ఇక్కడితో ఆ విషయాన్ని వదిలేయండి అని అల్లు అరవింద్ కోరారు.



## లెక్కల మాస్టర్ 'లెక్క' తప్పు

అల్లు అర్జున్‌ను ఏకంగా సీనియర్ నటుడు ఎస్వి రంగారావుతో డైరెక్టర్ సుకుమార్ పోల్చడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్లు అర్జున్ – సుకుమార్ కలయికలో తెరకెక్కిన పుష్ప 2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో శనివారం సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేసారు. గతంలో జరిగిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకొని , ఈసారి ఎలాంటి హడావిడి , ఆర్భాటాలు చేయకుండా చాల సింపుల్ గా , రహస్యంగా ఈవెంట్ జరిపారు. కాగా ఈవెంట్ లో సుకుమార్ మాట్లాడుతూ.. అల్లు అర్జున్ ను ఏకంగా రంగారావుతో పోల్చడం పై చాలామంది విమర్శలు చేస్తున్నారు. భారతీయ చలన చిత్ర రంగంలోనే ఎస్వీఆర్‌ని కొట్టే ఆర్టిస్టు ఇప్పటి వరకూ పుట్టడు.. పుట్టబోడు. అలాంటి ఎస్వీఆర్ తో బన్నీని పోల్చడం ఏమాత్రం బాగాలేదు. ఒకవేళ అభిమానులు సుకుమార్ దగ్గర ఈ విషయాన్ని సరిగ్గా చెప్పినట్టే ప్రస్తావించి, తమ అభిమానాన్ని చాటుకొని ఉండొచ్చు. కానీ.. దాన్ని సుకుమార్ మనసులోనే దాచుకోవాల్సింది. ఎందుకంటే సుకుమార్ లాజిక్కుల్లో దిట్ట. ఎస్వీఆర్ బన్నీ.. పోలిక లేదు కదా.. అని మనసులోనే అనుకొని, దాన్ని అక్కడే నిక్షిప్తం చేయాల్సింది. దాన్ని అందరి ముందూ బయట పెట్టాడు. అప్పటికప్పుడు ఈ పోలిక వేదిక ముందున్నవాళ్లనీ, ముఖ్యంగా అల్లు అర్జున్‌నీ, ఆయన అభిమానుల్ని సంతోషపరిచి ఉండొచ్చు,. కానీ కాసేపయ్యాక ఆలోచిస్తే.. 'ఈ పోలిక ఎంత దారుణం' అని స్వయంగా సుకుమార్‌కే అనిపించి ఉండొచ్చు అని నెటిజన్లు కామెంట్స్ వేస్తున్నారు.

## నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ లైలా. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్న విశ్వక్ సేన్.. ఈసారి లైలాగా ఆకట్టుకోవడానికి రెడీ అవుతున్నారు. ఈ సినిమాలో లేడీ గెటప్ లో కనిపించనున్నాడు విశ్వక్ సేన్. ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమా ఇప్పుడు చిక్కుల్లో పడింది. లైలా సినిమాను బాయ్ కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. దానికి కారణం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నటుడు పృథ్వీ చేసిన కామెంట్స్.. సినిమా మొదలయ్యేటప్పుడు 150గొర్రెలు ఉన్నాయి. సినిమా చివరికి 11 గొర్రెలు అయ్యాయి అంటూ పృథ్వీ చేసిన కామెంట్స్ ఇప్పుడు దుమారాన్ని రేపాయి. దాంతో సోషల్ మీడియాలో బాయ్ కాట్ లైలా అనే ట్యాగ్ ట్రెండ్ అవుతుంది. దీని పై హీరో విశ్వక్ సేన్, నిర్మాత సాహు క్లారిటీ ఇచ్చారు . ఈ మేరకు ఓ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. దాంట్లో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఆ పలాన వ్యక్తి స్టేజి మీద ఏం మాట్లాడుతాడు అనేది మేము ఎలా కంట్రోల్ చేయగలుగుతాం. ఆయన స్టేజ్ మీద మాట్లాడుతున్నప్పుడు నేను, నిర్మాత సాహు గారు చిరంజీవి గారిని రిసీవ్ చేసుకోవడానికి బయటకి వెళ్ళాము. ఫంక్షన్ అయిపోయిన తర్వాత ఇంటికి వెళ్లి చూస్తే సోషల్ మీడియా అంతా బాయ్ కాట్ లైలా అని కనిపించింది. మ్యాటర్ ఏంటి అని ఆరా తీస్తే అప్పుడు విషయం మాకు అర్థమైంది. ఆయన మాట్లాడుతున్నప్పుడు మేము అక్కడే ఉంటే కచ్చితంగా ఆపేవాళ్ళం లేదంటే అక్కడే క్షమాపణ చెప్పే వాళ్ళము. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి చదువు సంస్కారం నేను నేర్పియలేను కదా. స్టేజ్ మీద మాట్లాడిన ఆ వ్యక్తి అనుభవం అంతా వయసు లేదు నాకు. ఆయన అలా ఎందుకు మాట్లాడారు అనేది మాకు తెలియదు. సినిమాలో నటించాడు కాబట్టి స్టేజి మీదకి పిలిచి మాట్లాడమని చెప్పాము అంతేకానీ ఆయన ఏం మాట్లాడుతాడు అనేది మేము కంట్రోల్ చేయలేము. ఎవరో ఒకరు చేసిన తప్పుకు మా సినిమాను బలి చేయొద్దు అని మిమ్మల్ని రిక్వెస్ట్ చేయడానికి మీడియా ముందుకు వచ్చాము.. సినిమాలో ఎన్ని గొర్రెలు ఉంటాయో.. చివరకు వచ్చేసరికి కూడా అన్ని గొర్రెలు మాత్రమే ఉంటాయి. మా సినిమా ఈవెంట్ లో జరిగింది కాబట్టి నేను సారీ చెప్తున్నాను. దయచేసి మా సినిమాను చంపేయకండి. మాది సినిమా ఈవెంట్ రాజకీయాలు మాట్లాడకూడదు.. కానీ అనుకోకుండా అలా జరిగింది. నాకు రాజకీయాలు మాట్లాడేంత అనుభవం కూడా లేదు. ఆయన మాట్లాడేటప్పుడు నేను ఎదురుగా ఉన్నానని నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా.. అని విశ్వక్ సేన్ అన్నారు.